


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 10 అక్టోబర్ 2025 12 పేజీలు





# స్థానిక ఎన్నికలకు బ్రేక్

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే
- జీవో-9 పై కోర్టు తాత్కాలిక ఆదేశాలు
- ప్రభుత్వానికి నాలుగు వారాల కౌంటర్ గడువు
- ఎన్నికల నోటిఫికేషన్‌పై కూడా స్టే
- ఎన్నికల ప్రక్రియలో అనిశ్చితి
- మొత్తంగా ఆరు వారాల ఆలస్యం
- హైకోర్టు ఆదేశాలకు లోబడి వ్యవహరిస్తామన్న ఈసీ
- నిరాశ నిస్పృహల్లో ఆశావాహులు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు తాత్కాలికంగా స్టే విధించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. హైకోర్టు ప్రభుత్వం నాలుగు వారాల్లో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. అనంతరం పిటిషనర్లు రెండు వారాల్లో తమ సమాధానాలు సమర్పించాలి. ఈ క్రమంలో విచారణ మొత్తం ఆరు వారాల పాటు వాయిదా పడింది.

2లో



# రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం

- రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ధాన్యం సేకరణలో ఇబ్బందులు లేకుండా చూడాలి
- గన్ని సంచులు, ఇతర సామగ్రి అందుబాటులో ఉన్నాయి
- జిల్లా కలెక్టర్ ఎం. హరిత
- ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష



**సూర్య రాజన్న సిరిసిల్ల**

రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించడమే లక్ష్యమని కలెక్టర్ ఎం. హరిత స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ 2025-26 ధాన్యం సేకరణపై పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, రవాణా, మార్కెటింగ్, సహకార, ఐకేపీ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలోని ఆడిటోరియంలో గురువారం సమీక్ష సమావేశం (మిగతా 2లో)

# సమాచార హక్కు చట్టం అమలు 20 ఏళ్లు పూర్తి

- కరీంనగర్ జిల్లాకు రాష్ట్ర స్థాయి పురస్కారం
- అవార్డును స్వీకరించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో



# స్థానిక ఎన్నికలకు బ్రేక్

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై కూడా హైకోర్టు ఆరు వారాల స్టే ఇచ్చింది. ఈ వ్యవధిలో ఎన్నికల ప్రక్రియ కొనసాగించరాదని ఎన్నికల సంఘానికి సూచించింది. బీసీ రిజర్వేషన్ల శాతం పెంపు నిర్ణయంపై పలు పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి. వాదనలు విన్న న్యాయస్థానం తాత్కాలికంగా జీవో అమలుపై ఆపద్ధర్మ ఆదేశాలు జారీ చేసింది.కోర్టు ఆదేశాలతో ఎన్నికల షెడ్యూల్‌పై అనిశ్చితి నెలకొంది. ఇప్పటికే నోటిఫికేషన్ ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పుడు తదుపరి చర్యలపై పునరాలోచనలో పడింది.ప్రభుత్వం త్వరలోనే హైకోర్టులో కౌంటర్ సమర్పించనుంది. అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించే అవకాశముందని అధికార వర్గాలు వెల్లడించాయి. కోర్టు ప్రభుత్వం నుంచి స్పష్టమైన వివరణ కోరింది.బీసీ రిజర్వేషన్ల అంశం తెలంగాణ రాజకీయాల్లో ఎప్పుడూ సున్నితమైనదే. ఈ రిజర్వేషన్ పెంపుతో ప్రభుత్వం బీసీ వర్గాల మద్దతు పొందాలనే ప్రయత్నం చేసిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం రాజకీయంగా కూడా ఒత్తిడిలో పడినట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు.హైకోర్టు తీర్పుతో ఎన్నో రోజులు ఎదురు చూస్తున్న స్థానిక నేతల ఆశలు అడియాశలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశవాహులు నిరాశకు గురయ్యారు. 20 నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురుచూస్తూ ఉన్న నేతలు ఒక్కసారిగా డీలపడ్డారు. మరోవైపు ఎన్నికల కమిషన్ హైకోర్టు తీర్పుకు లోబడి వ్యవహరిస్తామని దానికి తగ్గ చర్యలు చేపడతామని ప్రకటించింది.

## హామీలు ఇచ్చారు... అమలు మరిచారు..

### - హామీలు అమలు చేసే వరకు పోరాటం..

### - స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ను తరిమికొట్టాలి - బాకీ కార్డు ఆవిష్కరించిన: మాజీ మంత్రి కొప్పుల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు అడ్డగోలు హామీలు ఇచ్చి అమలు చేయకుండా మోసం చేస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏఏ వర్గానికి ఎంత బాకీ ఉందో బాకీ కార్డు ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తామని అన్నారు. గురువారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. అవినీతితోపాటు అస్తవ్యస్తమైన పాలనను సాగిస్తోందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఏ ఏ వర్గానికి ఎంత బాకీ పడ్డారో బాకీ కార్డు ద్వారా ప్రజలలోకి వెళ్లి విస్తృతంగా వివరించాలని అన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ నాయకులు ఓటు అడగడానికి మీ ఇళ్లకు వస్తే బాకీ కార్డు చూపించి మాకు రావాల్సిన బాకీ ఇవ్వండి అని అడగండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు గంట రాములు మాజీ గ్రంథాల చైర్మన్ రఘువీర్ సింగ్. మార్కు లక్ష్మణ్, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2,11,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, ఈ సీజన్లో దాదాపు 2,70,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా గ్రామాల్లో వరి కోతలు మొదలు అయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెంటనే ఆయా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే రైతులకు ధాన్యం కేంద్రాలకు ఎలా తరలించాలి? తేమ శాతం వివరాలు తెలిపి టోకెన్లు ఇవ్వాలని ఆదేశించారు. సన్న ధాన్యాన్ని నిర్ధారించి, దాని వివరాలు కొనుగోలు కేంద్రాల బాధ్యులకు ఇవ్వాలని సూచించారు. ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ధాన్యం సేకరణ, రైతుల వివరాల నమోదు ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చామని కలెక్టర్ తెలిపారు.పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో ఇబ్బందులు తొలగించాలని సూచించారు. ధాన్యం సేకరణ, రవాణా, లారీలు ఇతర ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.



ధాన్యాన్ని సేకరించేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో 144, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 79, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కలిపి మొత్తం 231 ప్రారంభించనున్నట్లు తెలిపారు.

### - అందుబాటులో పరికరాలు

జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. టార్పాలిన్లు 7592, తూకం వేసే యంత్రాలు 764, ప్యాడీ క్లీనర్లు 731, తేమ శాతం చూసే మెషిన్లు 603, గ్రైన్ కాలిపర్స్ 270 ఇతర యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ డీసీఎస్ఓ చంద్రప్రకాష్, జిల్లా మేనేజర్ రజిత డీఏఓ అఫ్జల్ బేగం, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఓ రామకృష్ణ, డీఎంఓ ప్రకాష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లను గురువారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మయాంక్ మిట్టల్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే లు సందర్శించి పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎన్నికల అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీటిసి నామినేషన్ల కోసం ఒక కౌంటర్ ను ఎంపిటిసిల నామినేషన్ల కోసం మూడు కౌంటర్లను ఏర్పాటు చేశారు. జడ్పీటిసి ఎన్నికల నామినేషన్ల రిటర్నింగ్ అధికారిగా అలిశెట్టి రాజేంద్ర ప్రసాద్ ను ప్రభుత్వం నియమించింది. మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో ఎన్నికల కోసం హుజురాబాద్ ఆర్డీవో సిహెచ్ రమేష్ బాబు, తహశీల్దార్ కే. కనకయ్య, ఎంపిడిఓ తూర్పాటి సునీత లు ఏర్పాట్లు చేశారు. నామినేషన్లు వేసే వారికి ఇలాంటి సందేహాలు తీర్చడం కోసం కార్యాలయాల్లో నాలుగు హెల్ప్ డేస్కులను ఏర్పాటు చేశారు. 12 మంది ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించడానికి మూడు చోట్ల ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిరణ్ కుమార్ గౌడ్, సూపరిండెంట్ వేణుగోపాల్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బహుజనులకు సాధికారత కోసం కృషి చేసిన వ్యక్తి మాన్య శ్రీ కాన్షీరాం

### - మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల సతీష్

**సూర్య కరీంనగర్**



బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ అధ్యక్షతన బహుజన్ సమాజ్ పార్టీ (BSP) స్థాపకులు, BAMCEF, DS4, BSP వ్యవస్థాపకులు అయిన మాన్యవర కాన్షీరాం జీ గారి 19వ వర్ధంతి సెమినార్ ఫిల్మ్ భవన్ కరీంనగర్ లో నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ ముఖ్య అతిథిగా గొల్ల సతీష్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై మాన్య శ్రీ కాన్షీరాం చేసిన త్యాగాలు, సేవలు, బహుజనుల సాధికారత కోసం చేసిన కృషిని స్మరించుకుంటూ ఒక సెమినార్ నిర్వహించబడుతుంది.డా.బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికార సాధన కోసం మాన్యవర్ కాన్షీరామ్ బీఎస్పీని స్థాపించారు. మహాత్మా పూలే, అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో పోరాడుతున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీలను రాజ్యాధికారం రుచి చూపించారు .ఈ దేశంలో వేల ఏళ్లుగా అవమానాలకు గురవుతున్న జాతులకు ఆత్మగౌరవం దక్కాలంటే రాజ్యాధికారం దక్కాలి.రాజ్యాధికారం దక్కనంతకాలం మన జాతులకు అవమానాలు, అణిచివేతలు, దాడులు తప్పవు అని..ఉత్తర్ ప్రదేశ్ లో రాజ్యాధికారం దక్కేలా కృషి చేశారు. బెహన్ కుమారి మాయావతిని ముఖ్య మంత్రి చేసి మనువాదులతో అహర్నిశలు పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ అక్కి బాలకిషన్,జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రశాంత్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాలి తిరుపతి,జిల్లా కోశాధికారి ఉల్లెందుల మహేష్,మాజీ జోనల్ కో ఆర్డినేటర్లు,కళ్ళేపల్లి రాజేందర్,మంద బాలయ్య,మారేపల్లి మొగిలయ్య,అసెంబ్లీ అధ్యక్ష,ఇంచార్జిలు కంపెల్లి రాజు,కుమ్మరి సంపత్,నిశాని రాజమల్లు,మచ్చ సంపత్ సామెల్,ఉల్లెందుల అరుణ్,నివాస్,ప్రభాకర్,సాయి తదితరులు పాల్గొన్నారు%ో

## సమాచార హక్కు చట్టం అమలు 20 ఏళ్లు పూర్తి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సమాచార హక్కు చట్టం (RTI) అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వారోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ కేటగిరీలో రాష్ట్ర స్థాయి అవార్డు అందుకుంది. జిల్లా తరపున కలెక్టర్ పమేలా సత్పతి అవార్డును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా స్వీకరించారు. సమాచార హక్కు చట్టం అమలులో కరీంనగర్ జిల్లా మంచి పనితీరు కనబరిచిందని కమిషన్ అభినందించింది.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



## జిల్లా వైద్యాధికారిణి సర్కార్ దావఖాన ఆకస్మిక తనిఖీ

**- సమయపాలన పాటించాలి, ఆరోగ్య పథకాల లక్ష్యాలు సాధించేలా చూసుకోవాలి**

**- జిల్లా వైద్య ఆరోగ్య వైద్యాధికారిణి ఏస్. రజిత**

**సూర్య, ఇల్లంతకుంట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని సర్కార్ దావఖానను జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.ఏస్ రజిత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలని, కేంద్ర ఆరోగ్య పథకాల లక్ష్యాలు సాధించాలని, పొగాకు



నివారణ కార్యక్రమం అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసి పొగాకు వాడడం వల్ల నోటి క్యాన్సర్, టిబి లాంటి (ఊపిరితిత్తుల) వ్యాధులు, హృదయ సంబంధిత వ్యాధులు మరియు దంత అనేక తీవ్రమైన సమస్యలు వచ్చే అవకాశం వుందన్నారు. ప్రచార కార్యక్రమాల ద్వారా గ్రామాలలో, పాఠశాలలో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి, ప్రభుత్వ నియమాల ప్రకారం విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో పాను, సిగరెట్( పొగాకు) ఉంచాలని,రద్దీ (సమూహాల) ప్రదేశాలలో సిగరెట్,బీడీ లాంటివి తాగడం నిషేధమని,18 సంవత్సరాలలోపు పిల్లలకు సిగరెట్ అమ్మకూడదని, లేనియెడల చట్ట ప్రకారం చర్యలు ఉంటావని అవగాహన కల్పించాల్సిందిగా సూచించినారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రామ కృష్ణ, డాక్టర్ అనిత, ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జీవనజ్యోతి, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శివ భక్తమార్కండేయ ఆలయాన్ని పునర్నిర్మాణం చేద్దాం

**- కన్వీనర్ మోర శ్రీనివాస్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



అతి త్వరలో శ్రీ శివ భక్తమార్కండేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం కోసం నిధి సమర్పణ కార్యక్రమం చేపడుతున్నట్లు శ్రీ మార్కండేయ స్వామి జయంతి మహోత్సవ సమితి కన్వీనర్ మోర శ్రీనివాస్ తెలిపారు.సిరిసిల్ల పద్మశాలి కులబంధువులకు, హిందూ బంధువులకు సిరిసిల్ల మార్కండేయ వీధిలో అత్యంత పురాతనమైన విశిష్టమైన శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయము పునర్నిర్మాణంకై శ్రీ మార్కండేయ స్వామి జయంతి మహోత్సవ సమితి కార్యచరణను ప్రారంభించగా దీనికి సంబంధించిన వివరాలను గురువారం రోజున మీడియా ముందు వెల్లడించారు.ఈ సందర్భంగా మోర శ్రీనివాస్ మాట్లాడుతూ గత రెండు నెలల నుండే పద్మశాలి కులబంధువులతో, హిందు బంధువులతో సమాజంలోని అందరిని కలుపుకుని పోయే విధంగా దేవాలయాల ఆధారంగా 22 సమావేశాలను శాంతి నగర్ నుండి భూపతినగర్ వరకు, చంద్రంపేట నుండి సాయి నగర్ వరకు నిర్వహించి అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. దేవాలయ పునర్నిర్మాణం హిందూ సంఘటనా శక్తికి,ఆత్మ గౌరవానికి, సమరసతకు చిహ్నంగా శ్రీ లలితా పరమేశ్వరీ లక్ష్మీనారాయణ సహిత శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మాణములో సామాన్యుడి నుండి సంపన్నుడి వరకు అందరినీ భాగస్వామ్యం చేయాలని భావించి అందుకు నిధి సమర్పణ కార్యాచరణను త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఇటీవల అయోధ్యలో భవ్యమైన దివ్యమైన అయోధ్య రామ మందిర నిర్మాణముకై జరిపిన నిధి సమర్పణ కార్య విధానమే స్ఫూర్తిగా తీసుకుని సామాన్యుడి నుండి సంపన్నుడి వరకు అందరం దేవుడి ముందర సమానమే అనే భావనతో ప్రయత్నం చేసి సిరిసిల్లలో దివ్యమైన, భవ్యమైన శ్రీ మార్కండేయ ఆలయాన్ని పునర్నిర్మాణం చేద్దామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మెరుగు సత్యనారాయణ,మాదాస శ్రీనివాస్,నాగుల శ్రీనివాస్, కోడం రవి,గుంటుక పురుషోత్తం,చిమ్మని ప్రకాష్,గాజుల సదానందం, గుడ్ల విష్ణు,జిందం రవి,ఎనగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఐసీడీఎస్ సిడిపిఓ సౌందర్యరాణి**

**సూర్య రుద్రంగి**



పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని వేములవాడ ఐసీడీ ఎస్ సిడిపిఓ సౌందర్యరాణి అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగం గా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం రుద్రంగి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-5లో పోషక స్టాల్ను ఏర్పాటు చేసి తల్లులకు, గర్భవతు లకు ఐసీడీఎస్ సిడిపిఓ సౌందర్యరాణి అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పోషక ఆహారం యొక్క ప్రాముఖ్యత, గర్భిణీ మహిళల రక్తహీనత, పెరుగుదల, తల్లులు, పిల్లలలోని పోషక ఆహారం, అంటువ్యాధుల నివారణపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పాలు, కోడిగుడ్లు, పౌష్టికాహారం, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న ఆరోగ్యలక్ష్మి సంపూర్ణ భోజన పథకం ద్వారా అందిస్తున్న పోషక ఆహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం పలువురు చిన్నారులకు అన్నప్రా సన, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత, అంగన్వాడీ ఉపాధ్యాయులతో పాటు గర్భవతులు, 6 నెలలు పిల్లల తల్లులు, మహిళలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్టును ఖండిస్తూ నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావుని హౌస్ అరెస్టు చేయడంను ఖండిస్తూ కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ,ప్రజల పక్షాన నిలిచే నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్టీసీ బస్సు చార్జీలను 50 శాతం పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ నాయకత్వంలో ఆర్టీసీ భవన్ వద్ద వినతిపత్రం ఇవ్వడానికి ముందే నాయకులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ప్రజల పక్షాన నిలిచిన వారిని చూసి భయపడటం కాంగ్రెస్ ప్రభుత్వ బలహీనతకు నిదర్శనం అన్నారు.హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాకపోవడంపై కక్ష సాధింపులు మొదలుపెట్టిందని,ఆర్టీసీ కార్గోను ప్రైవేట్ పరం చేయడం,బస్సు చార్జీలు పెంచడం ప్రజలకు భారంగా మారిందని ఇదేనా ఇందిరమ్మ రాజ్యం-ఇదేనా ప్రజా పాలన అని ప్రశ్నించారు.ఎన్ని అరెస్టులు చేసినా బిఆర్ఎస్ వెనుకడదని కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మట్టి శ్రీనివాస్,శివరాం,అడిచర్ల సాయి,గాజుల మహేష్, సంపత్,వెలమల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- కలెక్టర్ ఎం. హరిత**

**- బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ**

**సూర్య బోయినపల్లి**



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. బోయిన పల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు, రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలనీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ నాయకులు గుర్రం అశోక్ డిమాండ్ చేశారు.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. సిఐటియు ఆధ్వర్యంలో బి వై.నగర్ లోని కామ్రేడ్..అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్‌లో సిరిసిల్ల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అక్టోబర్ 14,15 తేదీలలో రంగారెడ్డి జిల్లాలో జరిగే తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు సూరం పద్మ, శ్రీరాముల రమేష్, చంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాసారపు శంకర్, సుల్తాన్ నర్సయ్య,రెడ్డిమల్ల రాజయ్య,ఏల్పుల బాలయ్య,బాబా కిషన్,శ్రీనివాస్,మల్లేశం మమత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం వితరణ చేసిన మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామానికి చెందిన మామిండ్ల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా, బద్దనపల్లి గ్రామానికి చెందిన కంది గంగాధర్ అనారోగ్యంతో మృతిచెందగా మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య బాధిత రెండు కుటుంబాలను పరామర్శించి క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బాధిత పేద కుటుంబాలకు తన వంతు సాయం అందించి అండగా నిలిచిన కోడి అంతయ్యకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు, నాయకులు.అంతయ్య వెంట బిఆర్ఎస్ నాయకులు నవీన్ రావ్, సిలివేరి చిరంజీవి, కోలపురి నరేష్, శివరాత్రి ఐలయ్య, చెంచు బాబు తదితరులు ఉన్నారు.

## ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

**సూర్య బోయినపల్లి**



మండలంలో గురువారం ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో తడగొండ బోయినపల్లి గ్రామ శివారులలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు, వాహనాల పత్రాలు ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు ఆయనతోపాటు పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.





# వ్యక్తి హత్యకేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**- కీలక తీర్పునిచ్చిన ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి నారాయణ**

**- నేరం చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరు - ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితులు దారంగుల రాజు, దారంగుల రాజేశం అనే వ్యక్తులకు జీవిత ఖైదు తో పాటు ఒక్కొక్కరికి పది హేను వేల రూపాయల జరిమానా విధిస్తూ ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ట్ సెషన్స్ జడ్జ్ నారాయణ గురు వారం తీర్పు వెలువరించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా దండపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన సూర దుర్గయ్య(60) అనే వ్యక్తి అదే గ్రామంలో బండ కొట్టే పనిచేస్తూ జీవనం కొన సాగించేవాడు. అదే గ్రామానికి చెందిన దారం గుల రాజేశం, దారంగుల రాజు అనే అన్నదమ్ము లతో సూర దుర్గయ్యకు పాత గొడవలు జరుగు తుండేవి. 2021 ఫిబ్రవరి 19న దుర్గయ్య మద్యం సేవించి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళడం జరిగిం ది. రాత్రి సమయమైనా దుర్గయ్య ఇంటికి రాకపో యేసరికి కుటుంబ సభ్యులు ఎంత వెతికిన ఆచూ కీ దొరకలేదు. 22వ రోజున బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దునూరు గ్రామ శివారు లో గుట్టల ప్రాంతంలో



దుర్గయ్యను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ముఖం, తలపై బండరాయి తో కొట్టి, గాజు సీసాలతో పొడిచి హత్య చేయ డం జరిగిందని పోలీసులు గుర్తించారు.మృతుని కుమారుడు సూర శేకర్ ఫిర్యాదు మేరకు బుగ్గా రం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి సూర దుర్గయ్యను హత్య చేసిన నిందితులు అయన రాజు, రాజేశంలుగా గుర్తించి వారిని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవే శపెట్టారు.సాక్షులను విచారించి నిందితులపై నేరం రుజువు కావడంతో దారం గుల రాజు (33), దారంగుల రాజేశం(39) అనే నిందితులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 15000/- రూపాయల జరిమానా జడ్జి నారా యణ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చి తంగా శిక్షలు పడేలా చేస్తారని అన్నారు. పై కేస్‌లో నిందితునికి శిక్ష పడటం లో కృషి చేసిన పీ.పీ మల్లేశం,అప్పటి ఇన్వెస్టి గేషన్ ఇన్స్పెక్టర్‌లు రాంచంధర్ రావు, కోటేశ్వర్, సి.ఎం.ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్, సి.ఎం.ఎస్ కానిస్టేబుల్‌లు రాజు నాయక్, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## మానసిక సమస్యల పరిష్కారానికి ఫోన్ ఇన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్స వం సందర్భంగా ఏ ఆర్ పి పి ఇండియా ఆధ్వర్యంలో మానసిక సమస్యల పరిష్కారానికి ఉచిత ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు జాతీయ అధ్యక్షులు డా.అట్ల శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ రేహాబిలిటేషన్ సైకాలజిస్ట్ అండ్ ప్రొఫెష నల్స్ ఇండియా ఆధ్వర్యంలో ఉచిత ఫోన్-ఇన్ కార్యక్రమం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిర్వహించబడుతుంది.ఈ సందర్భం గా ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు డా. శ్రీనివాస్ రెడ్డి అట్ల మాట్లాడుతూ ప్రతీ మనిషి మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, సమస్యల పరిష్కారానికి కృషి, నిపుణుల మార్గదర్శకత్వం పొందడం ప్రస్తుత కాలంలో అత్యంత అవసరం. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో సమానంగా ప్రాధాన్యత కలిగి ఉంది. అందుకే ఈ ఉచిత ఫోన్-ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న రీహాబిలిటేషన్ సైకాల జిస్టులు మానసిక ఆరోగ్య నిపుణులు పాల్గొని ఉచిత సలహాలు మార్గదర్శ కత్వం అందిస్తారు. ప్రజలు తమ మానసిక సమస్యలు ఒత్తిడి, ఆందోళన, నిరాశ, పరీక్ష భయం, కుటుంబ ఉద్యోగ ఒత్తిడి వంటి మానసిక అంశాలపై నిపుణులను సంప్రదించవచ్చు అని, ప్రజలందరినీ ఈ కార్యక్రమాన్ని విని యోగించుకొని మానసిక ఆరోగ్యంపై సరైన అవగాహన పొందాలని, సహా యం అవసరమైతే సంకోచించకుండా మొబైల్ నంబర్ 9703935321 యందు సంప్రదించాలని కోరారు.

## పోషణ మాసం కార్యక్రమం

**సూర్య మల్యాల**



మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మల్యాల ఐ.సి.డి.ఎస్ కార్యాల యంలో గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా Dr. B.నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తల్లి బిడ్డ పోషకాహారం తీసుకోవాలని అన్నారు. అలాగే అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఎస్సై నరేష్ కుమార్ మాట్లాడుతు ప్రతి గర్భిణి బాలింతలు కిశోర బాలికలు పోషకాహార ఆహారం తీసుకోవాలని అన్నారు. ముత్యంపేట మల్యాల సెక్టార్‌లో గర్భిణు లకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించి బేటి జన్మోస్తవ్‌కి సంభందించి ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారికి బట్టలు పెట్టి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి సి.డి.పి.ఓ వీరలక్ష్మి, ఎ.సి.డి.పి.ఓ అరవిం ద, ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్‌లు పవిత్ర, శారద, మహేశ్వరి, సుభద్ర, ఉమా సుధారాణి, జ్యోతి జానకి, పి హెచ్ సి MO, ఆరోగ్య పర్యవేక్షకురాలు రమణమ్మ, అశ్విని,హేమ, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంధి, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఆర్డీవో కార్యాలయ సామాగ్రిని జప్తు చేసిన జగిత్యాల కోర్టు

**సూర్య జగిత్యాల ప్రతినిధి 03**




జగిత్యాల ఆర్డీవో కార్యాలయ సామాగ్రిని జగిత్యాల కోర్టు గురువారం జప్తు చేసింది. రైల్వే లైను కోసం తీసుకున్న భూములకు రైతులకు పరిహారం చెల్లించకపోవటంతో జప్తు చేయాలని కోర్టు ఆదేశించింది. పెద్దపల్లి-నిజా మాబాద్ రైల్వే లైన్ కోసం జగిత్యాల ప్రాంత రైతుల నుంచి 100 ఎకరాల భూమి ప్రభుత్వం సేకరించింది. 2006లో ఎకరానికి రూ.1.30 లక్షలు ప్రభుత్వం చెల్లించినప్పటికి అది చాలదని రైతులు కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు, సుప్రీమ్ కోర్టులోనూ రైతులకు ఎకరా రూ.15,97,200 చెల్లిం చాలని గతంలోనే ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ఆదేశించిన పరిహారం ఇవ్వకపోవటంతో కార్యాలయ సమాగ్రిని కోర్టు జప్తు చేసింది. కాగా గతంలోనూ కోర్టు మరో విషయంలో ఆర్డివో కార్యాలయ సామాగ్రితో పాటు ఆర్డివో వాహనాన్ని సైతం జప్తు చేయగా ప్రస్తుతం ఆర్ డి వో వాహనం అందుబాటులో లేకపోవడంతో కార్యాలయంలోని సామాగ్రి మాత్రం జప్తు చేశారు.

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికలకు జగి త్యాల జిల్లాలో నామినేషన్ జిల్లా ప్రక్రియ ప్రారంభం కాగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ నామినేషన్ల ప్రక్రియ జరుగు తున్న తీరును కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రా లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి.రాజా గౌడ్, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి,శ్రీనివాస్, ఎంపీడీఓలు, ఎమ్మార్వోలు సం బంధిత అధికారులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి

**సూర్య ఎండపల్లి**



మండలంలోనీ మారేడు పల్లి గ్రామంలో యువరైతు విద్యుత్తు షాక్‌తో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు మారే డు పల్లి గ్రామానికి చెందిన బింగి సతీష్ (35) పత్తికి క్రిమిసంహారక మందు కొట్టడానికి వెళుతున్న క్రమం లో, పక్క పొలంలో పందుల బెడద కొరకు ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెంద డం జరిగింది. కాగా మృతునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. బార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నారు. నిరుపేద కుటుం బానికి చెందిన యువ రైతు సతీష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పంచాయతీ కార్యదర్శుల జిల్లా కార్యవర్గ ఎన్నిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ పంచా యతీ కార్యదర్శుల జగిత్యాల జిల్లా నూతన కార్య వర్గ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షు డిగా బాల్ రెడ్డి వంశీధర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా నునావత్ రాజు, ఉమెన్ ప్రెసిడెంట్‌గా రవళి, ట్రెజ రర్‌గా సిద్ధం సతీష్ కుమార్ ఎన్నిక అయ్యారు.

## ఆర్టిఐపై అవగాహన కార్యక్రమం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని రైతు వేదికలో గురువారం ఆర్టిఐపై అవగాహన కార్యక్రమాన్ని తహసిల్దార్ వరప్రసాద్ నిర్వహిం చారు.ప్రతి సంవ త్సరం అక్టోబర్ 5 నుండి 12 వరకు "ఆర్టిఐ వారం" జరుపుకొనుటకు కోరగా మండలస్థాయి సమావేశం ఇబ్ర హీంపట్నంలో ఏర్పాటు చెయ్యడం జరి గినది.ఇట్టి కార్యక్రమములో మండల స్థాయి అధికారులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొనడం జరిగినది.ఇట్టి కార్యక్రమమును ఉద్దేశించి అధికార్లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం యొక్క ప్రాముక్యత, చట్ట పరిదిలోకి వచ్చే అంశాలను గ్రామ స్థాయి వరకు తీసుకువెళ్ళ గలిగే విదం గా అవగా హన కల్పించటం జగిరినది.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల కేంద్రంలో గురువారం రోజున ఎలక్ట్రి షన్ & ప్లంబింగ్ కార్మిక సంగం సమావేశం బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి గుట్ట కింద ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ఎలక్షన్ ఏర్పాటు చేసుకొని అధ్యక్షులు శంకు టాల జలపతి, ఉపాధ్యక్షులు గుమ్ముల రాజన్న,కోశాధికారి ఆడెపు మహేష్, ప్రధాన కార్యదర్శి చీర్నెని నరేష్ లను అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది. కార్యక్రమంలో సభ్యులు తదితరులు ఉన్నారు.

# కోర్టు తీర్పును గౌరవిస్తాం

### - కానీ వ్యక్తిగతంగా బాధగా ఉంది - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవోపై హైకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఇక్కడి ప్రధాన చౌరస్తాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించడం వ్యక్తిగతంగా బాధగా ఉందని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం, విద్యా, వైద్యం అందించాలనే ఒక గొప్ప సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ హై కమాండ్, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో కుల గణన చేపట్టారని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్ విషయంలో గవర్నర్ స్పష్టమైన వైఖరి తెలియజేయకపోవడం, రాష్ట్రపతిని కలిసేందుకు అనుమతి లభించకపోవడంతో కోర్టు స్టే విధించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్, బిజెపి పార్టీలు బడుగు, బలహీన వర్గాలను అణగదొక్కేందుకు చేస్తున్న కుట్రలో భాగమే ఎన్నికల వాయిదా అనే విషయాన్ని బహుజనులు గుర్తించాలని కోరారు. బీసీ రిజర్వేషన్‌కు సంబంధించిన అంశంలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఏదో ఒక రకంగా ఎన్నికలను అడ్డుకునేందుకు కుట్రలు చేశారని, రాబోయే రోజుల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని బహుజనులకు ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ 50 శాతం టికెట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని, బీసీలందరూ ఏకమై బీఆర్ఎస్, బిజెపి పార్టీలను ఎన్నికల్లో బొంద పెట్టాలని రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు.

# షీ టీమ్స్‌తో మహిళలకు భద్రత, రక్షణ

### - మహిళలకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే షీ టీంను సంప్రదించండి
### - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో మహిళలు, బాలికలు, విద్యార్థినీ విద్యార్థుల భద్రత, రక్షణే లక్ష్యంగా షీ టీమ్స్ పనిచేయడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఇక్కడి కమిషనరేట్ పరిధిలో రెండు షీ టీం బృందాలు పనిచేయడం జరుగుతుందని, ప్రధాన కూడళ్ళు, స్కూల్స్, కాలేజీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై, డయాల్ 100, టీ-సేఫ్ యాప్ మహిళ భద్రత, రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది అని చెప్పారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, క్యూఆర్ కోడ్, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే వారు, సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు, బాలికలు, విద్యార్థినిలు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని, ఏ సమస్యకు కూడా భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన, మాట్లాడినా విద్యార్థినీలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386, మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు. గత సెప్టెంబర్ నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్‌కి మొత్తం 66 పిర్యాదులు రావడం జరిగిందని చెప్పారు.

## ప్రజా ఫ్రంట్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా ఫ్రంట్ సభ్యులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ ప్రజా ఉద్యమం ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించికోగలమని అన్నారు. ఉద్యమకారుల సమక్షంలో ప్రజా గాయకుడు గద్దర్ మొదటి అధ్యక్షునిగా ఎన్నుకోబడి తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజా ఫ్రంట్ కు గద్దర్ తర్వాత ఆకుల భూమయ్య మరియు పులిమామిడి మద్దిలేటి అధ్యక్షులుగా పనిచేసి అమరులైనారని అన్నారు. ప్రజా ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, ఉపాధ్యక్షులు గాండ్ల మల్లేశంలు మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం లౌకిక, ప్రజాస్వామ్య శక్తులపై మూక దాడులకు పాల్పడుతూ, ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే దేశ ద్రోహులని, అర్బన్ నక్సలైట్ అని ప్రతిపక్ష నాయకులను కవులు, కళాకారులూ, మేధావులు, మీడియా ప్రతినిధులను జైల్లలో నిర్భందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ సభ్యులు బూపెల్లి సుధాకర్, కొంతం రాజు, కాంపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిమ్ ప్రారంభించిన ప్రిన్సిపాల్

**సూర్య సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని మంథని జే.ఎన్.టీ.యూ ఇంజనీరింగ్ కళాశాలలోని బాలుర వసతిగృహంలో కొత్తగా ఏర్పాటు చేసిన జిమ్‌ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా. బులుసు విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ కలిసి ప్రారంభించారు. యూనివర్శిటీ నిధులతో కొత్తగా ఏర్పాటు చేసిన జిమ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. కళాశాలలోని విద్యార్థులకు క్రీడా వసతులతో పాటు జిమ్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్యం వీటిని ఉపయోగించుకోని శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారు కావాలని సూచించారు. కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, పరిపాలనాధికారి సుమన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ్ పాల్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి.సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికూడదామని జిల్లా జడ్జి (డీఎల్ఎస్ఏ) స్వప్నా రాణి అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని అందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో నశా ముక్త్ భారత్ అభియాన్ అద్వర్యంలో స్థానిక అయ్యప్ప గుడి చౌరస్తాలో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి (డీఎల్ఎస్ఏ) స్వప్నా రాణి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో యువత జీవితం నాశనం అవుతుందని వాటికి దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. అనంతరం మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి క్రిష్ణ, సీఐ ప్రవీణ్, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఎస్ఐలు లక్ష్మణ్ రావు, మల్లేష్, సహదేవ్ సింగ్, అడ్వకేట్ ఝూన్సీ, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఉమ, రేణిగుంట్ల సతీష్, సఖి సీఏ స్వప్న, డీహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ అరుణతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ

**సూర్య- సుల్తానాబాద్**



ఈ నెల 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వికాసం మానసిక వికాలంగుల కేంద్రంలో జడ్జి దుర్గం గణేశ్ వికలాంగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ మానసిక వికలాంగులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ఎజిపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, న్యాయవాదులు మాదురి ఆంజనేయులు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివ కృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, ఐకేపీ ఎపియం ఆషాఢపు కనుకయ్య, సిసిలు శ్రీధర్ స్వామి, అరుణ, లలిత, ధర్మేందర్, రమేష్ పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### - సిఆర్‌పిల జిల్లా అధ్యక్షులు కుంబాల సుధాకర్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

13 ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తున్న సిఆర్పిల సమ స్యలు ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని సిఆర్పిల జిల్లా అధ్యక్షులు కుంభాల సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి మండల కార్యాలయంలో గురువారం సమావేశంలో మాట్లాడారు. చాలీచాలని జీతాలతో బ్రతుకులను దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు 23 రోజులపాటు సమ్మె చేసిన ప్రభుత్వం స్పందించకపోగా చివరికి బెదిరింపులకు గురిచేసి సమ్మెను విరవింపజేసి ఆర్థికపరమైన సమస్యలను తీరుస్తామని మంత్రులు హామీలు నెరవేర్చలేదని అన్నారు. సమ్మె సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం తరపున డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి బాధ్యత వహిస్తున్న విద్యా శాఖలో ఇలాంటి సమస్యలను పరిష్కరించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు తిరుపతి, కోఆర్డినేటర్ల సంఘ అధ్యక్షులు జె శ్రావణ్ కుమార్, సిసిఓ సంఘ అధ్యక్షులు రహీముద్దీన్, మెసెంజర్ల సంఘం అధ్యక్షుడు మామిడాల సంపత్, సిఆర్పిల మండల అధ్యక్షులు సుందరగిరి శ్రీనివాస్, మహిళా విభాగం కార్యదర్శి శ్రీలత, సిఆర్‌పిలు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

**- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళి కృష్ణ**

సూర్య, కరీంనగర్



రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళీకృష్ణ మండిపడ్డారు.గురువారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీకి ఎన్నిక ల్లో ఘోర పరాజయం పాలయ్యే అవకాశం ఉందని, ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉండడంతో రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్ప డుతుందన్నారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ సర్కార్ పనిచేయడం లేదని, కేవలం కోర్టుల్లో హడావిడి చేస్తూ, అసలు అంశా న్ని పక్కదోవ పట్టించే రాజకీయాలను కాంగ్రెస్ చేస్తుందని ఆయన ఫైర్ అయ్యారు.స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల గందరగోళంపై కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ విషయంలో ప్రజల్ని నమ్మించి మోసం చేసేందుకే కోర్టుల వద్ద మంత్రులు హడావిడి చేస్తున్నారని, నిన్న హైకోర్టు వద్ద మంత్రుల హడావుడి సినిమా హైడ్రామను తలపించిందనీ ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ను నిర్వహించాలనే ఆలోచన కాంగ్రెస్కు లేదని, పార్టీ పరంగా ఎన్నికల ప్రక్రియను ఇంత వరకు ప్రారంభించనిచని విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు నియోజక వర్గ ఇన్చార్జులు నాయకులకే ఎన్నికల నిర్వహణ పై అనుమానాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు జరగవని వారి పార్టీ క్యాడర్ కు కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని, కోర్టుల్లో కేసులు వేయించింది కాంగ్రెస్ పార్టీ ఫీజులు చెల్లించింది కాంగ్రెస్ నాయకులే నని ఆయన ఆరోపించారు.

## బీసీ రిజర్వేషన్ల స్టేకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు**

సూర్య, కరీంనగర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బాధ్యత వహించి రాజీనామా చేయాలి అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్. నం.9ను గౌరవనీయ న్యాయస్థానం కొట్టివేయడం రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా బీసీ వర్గాల సమాజానికి తీవ్ర నిరాశ కలిగించింది అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఈ జి.ఓ. చట్టపరంగా నిలబడదని, రాజ్యాంగపరమైన ఆధారం లేదని పూర్తిగా తెలిసే తెలుసుకుని కూడా ఉద్దేశపూర్వకంగా జారీ చేశారు. ఆయన కు ముందుగానే ఈ ఆదేశాన్ని కోర్టు కొట్టివేస్తుందని తెలిసినా, ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు నాటకం ఆడారు.కోర్టులో విచారణ జరుగుతున్న రోజునే మంత్రి వర్గ సభ్యులను హైకోర్టు, సుప్రీంకోర్టులకు పంపిస్తూ, తాను జి.ఓ.కు అనుకూలంగా తీర్పు రావాలనే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రజల్లో తప్పుడు భావన సృష్టించారు. ఇది ప్రజలతో చేసిన మోసం మాత్రమే కాదు, బీసీ వర్గాల ఆశలతో నిర్దయమైన ఆట కూడా.తెలంగాణ సమాజం ఆయన ఈ రాజకీయ మాయచాటువులను ఎప్పటికీ క్షమించదు. గౌరవనీయ న్యాయస్థానంపై ఎలాంటి నింద వేయరాదు, ఎందుకంటే వారు చట్టం, రాజ్యాంగం ప్రకారం నిర్ణయం ఇచ్చారు అని అన్నారు.

## మున్సిపల్ యూనియన్ లీడర్ ప్రహ్లాద్‌కు నివాళి

సూర్య, జమ్మికుంట



మున్సిపాలిటీ ఉద్యోగుల కోసం యూనియన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ గుర్తింపు పొందడానికి కృషి చేసిన యూనియన్ నేత ప్రహ్లద్ మృతికి జమ్మికుంట మున్సిపాలిటీ ఉద్యోగులు నివాళులర్పించారు.ఎలాంటి రాజకీయ పక్షిళ్లకు తలోగ్గకుండా మున్సిపల్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొంద డానికి కృషిచేసి, ఎన్జీవో యూనియన్ అనుబంధ సంస్థగా గుర్తింపు చేసిన యూనియన్ వ్యవస్థపాక నేత ప్రహలాద్ మరణించిన సందర్భంగా జమ్మి కుంట పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి గటించి నివాళులు అర్పించారు మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రహలద్ సేవలు ప్రతి మునిసిపల్ ఉద్యోగి మరువకూడదని వారి కృషి వల్లనే మునిసిపల్ ఉద్యోగులకు యూనియన్ అనే ఒక ప్లాట్ ఫామ్ లభించిందని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ట్రెజరీ ద్వారా జీతాలు పొందు తున్నారని, తమ హక్కులు సాధించుకోగలుగుతున్నామ నివారి ఆత్మకు, శాంతి కలగాలని, ప్రగాఢ సంతాపం తెలిపినారు. ఈ కార్యకమములో వికాస్ ఏఈ, జెయవో రాజ శేఖర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్, బిసి లు, వార్డ్ ఆఫీసేసర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కాపాడుకోవాలి

సూర్య, కరీంనగర్ టౌన్




స్థానిక శిశు మంది ర్ పాఠశాలలో మెంటల్ హెల్త్ & వెల్ బీయింగ్ అనే కార్యక్రమాన్ని, లయన్స్ ఇంటర్నేష నల్ జిల్లా గవర్నర్ సింహరాజు కోదం దరాములు పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి, చిన్ననాటి నుండి మంచి ఆలోచనలతో, మంచి పనులతో ఎదిగి, మీ ఇంటికి, సమాజానికి దేశానికి ఉపయోగపడే పౌరులుగా తయారు కావాలని ఉద్బోధించారు.మానసిక ఆరోగ్యం, సంక్షేమ సేవా వారోత్సవాల లో భాగంగా "మౌనం వీడి మద్ద తును పెంచుదాం "అనే ప్రధాన లక్ష్యంతో అన్ని వర్గాల వారికి మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించడమే ఈ బృహత్తర కార్యక్రమం ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానచార్య సముద్రాల రాజమౌళి, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విశ్వహిందూ పరిషత్ బాధ్యులు కోమల్ల రాజేందర్ రెడ్డి, గాలి పెల్లి వెంకట్, ఇనుగూరి రమేష్, ఇ.సింగమ రాజు పాల్గొని విజయవంత మొనర్చారు.

## సిఐటియు జిల్లా మహాసభ కరపత్రం ఆవిష్కరణ

సూర్య, జమ్మికుంట



హుజురాబాదులో అక్టోబర్ 12న జరిగే గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఐదో మహాసభను జయప్రదం చేయాల ని జమ్మికుంట మండల కేంద్రంలో ని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణ లో కరపత్రం ఆవిష్కరించారు ఇందులో పాల్గొన్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, CITU నిరంతరం పోరాడుతున్నట్టువంటి, సందర్భం లో ఇప్పటికే కొన్ని హక్కులు సాధించుకున్నప్పటికీ, ఇంకా కార్మికులకు ఉద్యోగ భద్రత కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికులకు నేరుగా ప్రభు త్వం వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికీ రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకువచ్చి, 60 నెంబర్ జీవో అమలు చేయాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కావాలన్నారు ఇందుకోసం ఈ మహాసభలలో చర్చించి భవి ష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయబడుతుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో యూనియన్ మండల అధ్యక్షుడు ఎండిగా రవీందర్రావు, నాయ కులు పెరుగు అశోక్, మేక మల్ల రాము, తిరుపతి, కుమార్ పాల్గొన్నారు.

## వాకర్స్‌కు ఉచిత వైద్య శిబిరం

సూర్య, హుజురాబాద్




హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కరీంనగర్ మెడి కవర్ హాస్పిటల్స్ గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్, డాక్టర్ సురక్ష వైద్య సిబ్బంది అనూష, హరిక శిబిరంలో పాల్గొని సుమారు 100కు పైగా ప్రజలకు ఉచితంగా బిపి, షుగర్, ఇతర పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూత్రాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమురవెల్లి హరి ప్రసాద్, ఉపాధ్యక్షులు మండల యాదగిరి, ప్రధాన కార్యదర్శి మతిన్, కోశాధికారి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు రమేష్, మాజీ అధ్యక్షులు ఎం. రమేష్, రవీందర్ బాబు, సృజన్, తేజ స్వరాజ్, కొలిపాక సారయ్య, బత్తుల సమ్మయ్య, పాక సతీష్, సాయి, శ్రీనివాస్ పటేల్, శ్రీనివాస్, సది రెడ్డి, జన్నయ్య తదితరులు పాల్గొన్నారు.సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య, సహాయ కార్యదర్శి కనకం సదానందం, జిల్లా, మండల నాయకులు, కార్మికులు, కర్షకులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

**- రఘుపాల్ రెడ్డి**

సూర్య, వీణవంక



వీణవంక మండల కేంద్రంలో ఉదయం 10 గంట లకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ప్రారంభించడం జరుగుతుందని వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కార్పొరేట్ శక్తులకు ప్రజాధనం ధారాదత్తం చేస్తున్న మోదీ ప్రభుత్వం

**- సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి ఆరోపణ**

సూర్య, శంకరపట్నం



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ ప్రజా ధనాన్ని ధారాదత్తం చేస్తోందని సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి ఆరోపించారు. గురువారం శంకరపట్నం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మోదీ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాలను విస్మరించి ఆదానీ, రిలయన్స్ వంటి కార్పొరేట్ సంస్థలకు ప్రాధాన్యమిస్తోం దని విమర్శించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందక, వారు కష్టాల్లో మునిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వర్షాలతో దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు

సూర్య, శంకరపట్నం



శంకరపట్నం మండల పరిధిలోని కాచా పూర్ వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మత్తడి, గండి పడటంతో బస్సు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితి స్థానికులకు ఇబ్బందులు కలిగించింది. గురువారం మాజీ జడ్పీటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో రవాణా సౌకర్యం కోసం చర్యలు తీసుకున్నారు. జెసిబి సహాయం తో దెబ్బతిన్న రోడ్డును బాగు చేసి, రాకపోకలకు అనువైన మార్గాన్ని సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పనులు పూర్తి కావడంతో ప్రజలు మళ్లీ బస్సు రాకపోకలను ఉపయోగించు కునే అవకాశం కలిగింది. స్థానిక ప్రజా ప్రతినిధుల చొరవతో ఈ సమస్య త్వరగా పరిష్కారమైందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## రెండు ఎంపిటీసీ స్థానాలకు నామినేషన్లు దాఖలు

సూర్య, జగిత్యాల ప్రతినిధి

స్థానిక ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లాలోని మొదటి విడత ఎంపిటిసి 108 స్థానాలకు గురువారం వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ ఎంపిటిసి స్థానానికి 1, కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం ఎంపిటిసి స్థానానికి 1 నామినేషన్ లు వచ్చాయని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీటిసి స్థానాలకు ఇంకా ఎవరు నామినేషన్ దాఖలు చేయలేదని అధికారులు వెల్లడించారు.

# చివరి లబ్ధిదారుడి వరకు ఇందిరమ్మ ఇండ్లిస్తాం

## - సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
## - ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన సుడా ఛైర్మన్

**సూర్య కరీంనగర్**

రేకుర్తి బుడిగె జంగాల కాలనీలో పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్దారుల ఇండ్లకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇల్లిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూమి ఉన్న చివరి లబ్ధిదారుని వరకు ఇండ్లు మంజూరు



చేస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో ఆలస్యమైనందున అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ఇంకా పూర్తి కాలేదని మిగిలిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. భూమి పూజ చేసుకున్న లబ్ధిదారులు తూర్పులా పోచవ్వ, పర్వతం స్వప్న, కళ్లెం అంజవ్వ, చింతల లక్ష్మి. ఈ కార్యక్రమంలో అస్తపురం రమేష్, పర్వతం మల్లేశం, అస్తపురం తిరుమల, మ్యాక శ్రీనివాస్, దుబ్బుల రాజయ్య, లింగంపల్లి లచ్చాయ్యా తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీపై పలు డివిజన్లలో సంతకాల సేకరణ

## - హాజరైన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

ఓటు చోరీపై పలు డివిజన్లలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ దేశ వ్యాప్తంగా చేస్తున్న ఓటు చోరీని అరికట్టడానికి రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమంలో భాగంగా అన్ని ప్రాంతాలలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని ప్రజలు దీంట్లో భాగస్వామ్యం అవుతున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. నగరం



లోని అన్ని డివిజన్లలో జరుగుతుందని అనుకున్న దానికంటే ఎక్కువ ప్రజల నుంచి స్పందన వస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు. మల్కాపూర్ 16 డివిజన్ లో స్థానిక నాయకుడు బొమ్మ ఈశ్వర్ గౌడ్ మరియు డివిజన్ అధ్యక్షుడు కాశీపాక శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మడుపు మోహన్, శ్రవణ్ నాయక్, పండుగ సాయి, కొక్కు సందీప్, గొర్రె పోచమల్లు, బొమ్మ సత్యనారాయణ, తొర్తి శ్రీనివాస్, కాసారపు ఎల్లా గౌడ్, తొర్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు. 20 వ ఇందిరమ్మ కాలనీ లో ఆస్తాపురం రమేష్ మరియు లత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆస్తా పురం తిరుమల, పర్వతం మల్లేశం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు HCL-Tech Bee

## - కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 11th 2025 Software రంగంలో ఉద్యోగ మేళ

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో HCL Technologies వారు నిర్వహిస్తున్న TECH Bee Programme కొరకు 2024/2025న పూర్తి చేసుకున్న వారు MPC,MEC,CEC,BIPC,Vocational Computers విద్యార్థులకు 11th అక్టోబర్ 2025 రోజున ఉదయం 10:00 గంటలకు Space Computer education, opp బస్టాండు చర్చి లైన్. మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా DIEO తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రంగ, ప్రవేట్ కళాశాలలో MPC,MEC,CEC, Vocational Computersలో 75% ఓవరాల్ గాను, 60% మార్కులు మ్యాతమాటిక్స్‌లో పొందిన అర్హులైన అభ్యర్థులు తమ (1) పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, (2) ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్, (3) ఆధార్ కార్డు నకలు,(4) ఒక ఫోటో, (5) ఆండ్రాయిడ్ మొబైల్‌తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్.సి.ఎల్. ప్రతినిది సెల్ఫోన్ నెంబర్‌ను 6303207394 / 79818 34205 సంప్రదించాలని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**



రేకుర్తిలో అంబేద్కర్ కూడలి వద్ద, ప్రైవే ట్ మార్కెటింగ్ కోచింగ్ సెంటర్ వద్ద కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్లకా ర్డులు ప్రదర్శించి నినాదాలు చేసినారు. కరపత్రాల ద్వారా వాహనదారులకు ఇచ్చి భద్రతా సూచనలు తెలిపినారు. కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధు లు మాట్లాడుతూ రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు మరణాలు అధికంగా అయితున్నాయి. కాబట్టి వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టులు పెట్టుకోవాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని అతివే గంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని వివరించినారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ప్లకార్డుల ద్వారా సూచనలు చేసినారు రోడ్డు ప్రమాదాలు జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు బండారి చంద్రయ్య దుర్గం లింగమూర్తి దుర్గం శ్రీనివాస్ బోర్లకుంట రేవంత్ జాడి అశోక్ దుర్గం శ్యాంసుందర్ బండారి రమేష్ దిలీప్ గోల్లే హరిప్రసాద్ నడిపెల్లి శ్రీహరి ఎండి షఫియోద్దీన్ పి విష్ణు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అవోపా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు పురస్కారం

**సూర్య జమ్మికుంట**



ఆవోపా మండల శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమం అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కూర విజెందర్ రెడ్డి విస్ డమ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, బాదం సురేష్ బాబు, రావి కంటి పవన్, ఆకినపల్లి శ్రీధర్ , అల్లంకి శ్రీనివాస్, తాడిశెట్టి సురేష్, చిదురాల అర్చన లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండ్ల నగేష్ ల, ఆర్థిక కార్యదర్శి మంచాల రాంబాబు, జమ్మికుంట ప్రముఖ వైద్యుడు ముక్క రాజేశ్వరయ్య, జోనల్ సభ్యులు, జిల్లా సభ్యులు, జమ్మికుంట మండల ఆవోపా సభ్యులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసే ఆవోపా తమను ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించడం చాలా ఆనందంగా ఉందని అందుకు జమ్మికుంట మండల ఆవోపా సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# పోస్ట్ ఆఫీస్ ను సందర్శించిన అల్ఫోర్స్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు కొత్తపల్లి తపాలా కార్యాలయాన్ని సందర్శించి సబ్ పోస్టుమాస్టర్ సంపత్‌కుమార్, పోస్టల్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తపాల సేవలు సామాజిక-ఆర్థిక అభివృద్ధికి పునాది వంటివని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలను మరోసారి మోసం చేసింది కాంగ్రెస్

**సూర్య కరీంనగర్**



గుంజపడుగు హరిప్రసాద్ బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి బీసీ వర్గాలను మోసం చేసిందని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడంతో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి బయటపడిందన్నారు. కోర్టు స్టే రాగానే ముఖ్యమంత్రి వర్గం సంబరాలు చేసుకోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం ద్వారా తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చేలా ప్రభుత్వం కృషి చేయాలని, అప్పుడు మాత్రమే బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్ లభిస్తుందని హరిప్రసాద్ అన్నారు.

# పోగొట్టుకున్న చరవాణిని భాదితునికి అప్పగించిన ఎసై వంశీకృష్ణ

**సూర్య గంగాధర**



గత రెండు నెలల క్రితం పోగొట్టుకున్న సెల్ఫోన్ ను బాధితునికి అప్పగించినట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. వివరాలలోకి వెళితే హైదరాబాద్‌కి చెందిన నరాల నాగేంద్ర గంగాధర మండల కేంద్రంలో తన సాంసంగ్ మొబైల్ పోగొట్టుకుని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మొబైల్ యొక్క వివరాలను ఐఎంఇఐ నంబర్లను సిఇఐఆర్ పోర్టల్లో నమోదు చేసి ఫోను ట్రేస్ చేసి బాధితునికి అప్పగించిన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా తమ ఫోన్‌ను పోగొట్టుకున్నట్లయితే వెంటనే సిఇఐఆర్ పోర్టల్‌లో ఫోన్ యొక్క ఐమెయిఐ నంబర్లను, వివరాలను నమోదు నమోదు చేయాలని బాధితులకు సూచిన్నట్లు పేర్కొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లను తొలగించాలి

**సూర్య, వీణవంక**



కనపర్తి గ్రామం నుండి వీణవంకకు వెళ్లే రహదారి మూలమలుపు వద్ద ఏపుగా పెరిగిన చెట్లు ఉండటంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే చెట్లను తొలగించాలని తడిగొప్పుల ప్రశాంత్ అధికారులను కోరారు. ఆయన మాట్లాడుతూ చెట్లతో కూడుకొని ఉన్న ఆ రోడ్డు అటు సైడ్ నుండి వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నా అధికారులకు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు ఉండడంతో వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రమాదకరం అయిన చెట్లను తొలిగించి వాహనదారులను ప్రమాదాల బారిన పడకుండా చూడాలని గ్రామ ప్రజలు తెలిపారు.

# డాక్టర్ కట్కూరి మహేందర్ రచనలు, ఉపాధ్యాయ సేవలు ఆదర్శప్రాయం

## - ఎంఈఓ లక్ష్మీ నారాయణ

**సూర్య, శంకరపట్నం**

ఉపాధ్యాయుడు, రచయిత, డాక్టర్ కట్కూరి మహేందర్ తన విద్యాబోధన, రచనలతో సమాజానికి మార్గదర్శనం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, ఆయన సేవలు ఆదర్శప్రాయమని మండల విద్యాధికారి లక్ష్మీ నారాయణ ప్రశంసించారు. గురువారం శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం మోడల్ స్కూల్‌లో జరిగిన 'తడ జీవ కైవత్వం' కవితా సంపుటి



ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహేందర్ ఉపాధ్యాయుడిగా విద్యార్థుల ఎదుగుదలకు అవిరళంగా కృషి చేస్తున్నారని, రచయితగా సమాజంలో సామాజిక చైత న్యాన్ని పెంపొందిస్తూ తెలంగాణ అస్తిత్వాన్ని తన కవితల ద్వారా ప్రతిబింబించారని కొనియాడారు. 'తడ జీవ కైవత్వం' సంపుటిలో మహేందర్ తెలంగాణ సంస్కృతి, అస్తిత్వాన్ని సమర్థవంతంగా ఆవిష్కరిం చారని పేర్కొన్నారు. ఆయన సేవలు, రచనలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే. ప్రభాకర్, ఉపాధ్యాయులు రాజు, సతీష్, శివ శంకర్, నాగమణి, ఫర్వీన్, ఆర్. రజిత, ఎస్. రజిత, సంధ్య, స్వప్న, రమణా రెడ్డి, జ్యోతి, అనిత తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమలు కాని 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య ధర్మపురి:**

అమలు కాని 420 హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలనీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రంలోని ఎస్ హెచ్. గార్డెన్ లో బీఆర్ఎస్ శ్రేణులతో గురువారం సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ బాకీ కార్డుని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా అమలు చేయడంపై చర్చించారు.ఈ కార్యక్రమం ద్వారా బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై ప్రజల్లో అవగాహన కల్పించా లని కోరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో నాయకులు ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచి ప్రతి వర్గానికి ప్రభుత్వం చేయాల్సిన హామీలు ఏమిటో వివరిం చాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు కోరే కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డులు చూపించి ప్రజలు నిలదీయాలని పిలుపు నిచ్చారు. అమలు కాని "420 హామీలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని" కోరారు. తెలంగాణ రాష్ట్రం లో మహిళలకు రూ. 2,500 చొప్పున 22 నెలలకు ఒక్కొక్కరికి రూ. 55 వేలు, వృద్ధులకు రూ. 44 వేలు, వికలాంగులకు రూ. 64వేలు, కల్యాణలక్ష్మి పథకం కింద పెండ్లయిన ప్రతి మహిళకు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడినట్టు



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, సౌళ్ళ భీమయ్య, అయ్యోరి రాజేష్, ఇందారపు రామన్న, వడ్నాల మల్లేశం, వేముల నరేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలి

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ

## - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**సూర్య, జమ్మికుంట రూరల్**

ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ చందు, డిప్యూటి డిఎంహెచ్ఓ తో కలిసి జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, ఫార్మసీ రూమ్ ను, లేబర్ రూమ్, రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీ లో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి పలు విషయాల పై దిశా నిర్దేశం చేశారు. ఎన్సిడి క్లినిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని, అందులో ఎన్సిడి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని, టిబి వ్యాధి నిర్ధారణ కొరకు ఏసిఎఫ్ క్యాంప్ లు పెట్టి, స్పూటమ్ సంపుల్స్ ను సేకరించాలని, అవసరం అనుకున్న వారికి ఎక్స్ రే తీయించాలని అన్నా రు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళ వారం, శుక్రవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, మహిళలందరూ పాల్గొ నేలా చూడాలని, జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శు క్రవారం సభ లో మహిళలందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహి ంచాలని, సీజనల్ వ్యాధుల మీద తీసుకో వాల్సిన జాగ్రత్తలు, డ్రైడే మీద ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. బిపి, షుగర్ మందులు ప్రైవేటుగా వాడే వారిని ప్రభుత్వం అందించే మందులనే వాడే విధంగా ప్రోత్సహించాలని, తద్వారా వారిని ఆర్థిక భారం



నుంచి తప్పించవచ్చని, ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పని చేస్తాయని పేర్కొన్నారు. అభ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని, ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగిం చుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, వైద్యాధికారి డాక్టర్ వరుణ, ఫార్మసిస్ట్ రాజ శ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయి కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దర్శనం..నిర్లక్ష్యానికి నిదర్శనం

## - భూ భారతీ ప్రజలకు కనిపించవద్దా..?

**సూర్య మల్లాపూర్**

రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో కొత్త ఆర్వో ఆర్ భూ భారతి చట్టం రూపకల్పనతో భూ సమస్యలను పరిష్కరించడానికి, భూ రికార్డులను ప్రక్షాళన చేయడానికి భూ భారతి అనే కొత్త చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చి నెలలు గడుస్తున్నప్పటికి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో దర్శనమిస్తున్న ధరణి సహాయ కేంద్రం ఫ్లెక్సి' ప్రజలను అయోమ యానికి గురిచేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికి ధరణి ని మార్చుతూ భూ భారతీ అమలు చేసారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించిన





విషయం విదితమే. రైతులు గతంలో అప్లికేషన్ చేసుకున్న సాదాబైనమా సంబంధిత దరఖా స్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించే దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిపివొ లు రెండు రోజులుగా గ్రామాల్లో సాదాబైనామ దరఖాస్తు సంబంధిత ఆధారిత పత్రాలను సేకరిస్తున్నారు. భూ భారతీ అమలులోకి వచ్చాక ఇంత జరుగుతున్న ధరణీ తొలగించి భూ భారతీ సహాయక కేంద్రం అని ఫ్లెక్సి ఎర్పాటు చేయకపోవడంతో అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టినట్లు అవుతుంది. వివిధ సమస్యల పై తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు ధరణి ఫ్లెక్సి దర్శనం ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన భూ భారతీ ప్రజలకు కనిపించకుండా పోతుందని పలు విధాల చర్చలకు దారితీసినట్లైంది.

# మనస్థాపంతో ఆర్మీ జవాన్ ఆత్మహత్య

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో కుటుంబ సమస్యలతో మనస్థాపానికి గురై ఆర్మీ జవాన్ పెరుమాళ్ళ రాజ్ కుమార్ (38) తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు తండ్రి బిక్షపతి కథనం ప్రకారం... రాజ్ కుమార్ సిఆర్పీఎఫ్ జవాన్ గా జార?ండ్ రాష్ట్రంలో పని చేస్తున్నాడని, అతనికి భార్య, కుమార్తె కలరని పేర్కొన్నారు. దసరా పండగ సందర్భంగా ఇంటికి వచ్చిన రాజ్ కుమార్ పండగ తర్వాత రెండు రోజుల నుండి నిస్పృహతో ఉంటున్నాడని, బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సందర్భంగా ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్... తన చావుకు ఎవరూ కారణం కాదని, తన కుమార్తెను తన తల్లిదండ్రుల వద్దనే ఉంచి పెంచాలని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూసైడ్ లెటర్‌లో రాజ్ కుమార్ రాశాడు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

## - అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ శాఖలలో పారదర్శకమైన పాలన అందించేందుకే సమాచార హక్కు చట్టం రూపొందించారని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సమాచార హక్కు చట్టం- 2005 అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఈ నెల 5 నుండి 12వ తేదీ వరకూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ 2005 లో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టంతో పాలనలో పారదర్శకత పెరిగిందన్నారు. జవాబుదారీతనం, పారదర్శకంగా పనిచేసేందుకు సమా చార హక్కు చట్టం దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరే సమాచారాన్ని అందించడంలో పిఐవో, ఏపీవోల బాధ్యత కలిగి ఉంటారని, వారు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరిన సమాచారం అందించాలన్నారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం-2005లోని అంశాలు, ఆర్టీఐ దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు, దరఖాస్తుదారుకు ఇవ్వాల్సిన సమాచారం, పీఐవో, ఏపీఐవో ల బాధ్యతలు, తదితర అంశాలపై సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ జి. కిషన్ అధికారులు, పీఐవో, ఏపీఐవోలకు క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేస్తామని జిల్లా అధికారులు, పిఐవోలు, ఏపీఐవోలతో అడిషనల్ కలెక్టర్ సమక్షంలో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, ఏవో సుధాకర్, కరీంనగర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, ఈడిఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల పీవోలు, ఏపీఐవోలు, అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య, శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శంకం పట్నం ఎంపిడివో కార్యా లయంలో ఏర్పాటు చేసిన ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. నామి



నేషన్ ప్రక్రియలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులతో చర్చించి, ప్రక్రియ వివరాలను తెలుసుకున్నారు. నామినేషన్ రుసుము కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపిడివో కృష్ణప్రసాద్, తహశీల్దార్ సురేఖ పాల్గొన్నారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు న్యాలపట్ల రాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చాడ

**సూర్య గన్నేరువరం**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు న్యాలపట్ల రాజు మాతృమూర్తి న్యాలపట్ల మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం గన్నేరువరం మండలం గునుకులకొండాపూర్ గ్రామంలో రాజు నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను సిపిఐ జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. మల్లవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గునుకుల కొండాపూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో న్యాలపట్ల మల్లవ్వ పాత్ర ఉందని, గత 40 సంవత్సరాలుగా వారి కుటుంబమంతా సిపిఐకి అండగా ఉంటున్నారని,తాను ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శిగా,ఇందుర్తి శాసనసభ్యులుగా పని చేస్తున్న కాలంలో మల్లవ్వతో, వారి కుటుంబసభ్యులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, మల్లవ్వ చిన్న కుమారుడు రాజు విద్యార్థి



యువజన దశ నుండే అనేక పోరాటాల్లో పాల్గొన్నాడని,ప్రస్తుతం సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కొనసాగుతున్నాడని,ప్రజల,సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న క్రమంలో అనేక ఆటుపోటులను ఎదుర్కొని కేసులపాలై జైలు జీవితం గడిపాడని,నాడు జనశక్తి వారితో ప్రాణహాని ఉన్నప్పటికీ కూడా మల్లవ్వ గానీ వారి కుటుంబం గానీ మొక్కవోని ధైర్యంతో ఉన్నారని, కుమారునికి ప్రాణహాని ఉన్నప్పటికీ కూడా మల్లవ్వ ఎంతో ధైర్యంగా ఉండేదని అలాంటి మల్లవ్వ మృతి చెందడం అత్యంత బాధాకరమని వారి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేయడంతో పాటు అండగా సిపిఐ ఉంటుందని వెంకటరెడ్డి తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కరీంనగర్, సిద్దిపేట జిల్లాల సిపిఐ కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి, జాగీరు సత్యనారాయణ,నాగెల్లి లక్ష్మారెడ్డి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సిపిఐ గన్నేరువరం మండల కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల అంజిరెడ్డి,బూడిద సదాశివ,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలీ బాపు రెడ్డి,నవాబు పేట మాజీ ఉప సర్పంచ్ ఎలగందుల రాజయ్య,సిపిఐ మండల నాయకులుమల్లయ్య,శ్రీనివాస్,అంజయ్య తదితరులు ఉన్నారు.

# సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నూతన కార్యాలయం నేడు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ–3,అడ్రియాల డివిజన్ బీఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నూతన కార్యాలయం నేడు ప్రారంభిస్తున్నట్లు ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, బ్రాంచ్ కార్యదర్శి రౌత్ రమేష్ పటేల్ తెలిపారు. బిఎంఎస్ బొగ్గు సెక్టార్ ఇన్–చార్జ్, బొగ్గు అపెక్స్ బోర్డు సభ్యుడు, భద్రతా బోర్డు సభ్యుడు కొత్త కాపు లక్ష్మారెడ్డి ప్రారంభిస్తారని, పులి రాజారెడ్డి,మంద రమాకాంత్, సింగరేణి యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య,అప్పాని శ్రీనివాస్, యతిపతి సారంగ పాణి పాల్గొంటారని వారు తెలిపారు. సెంటినరికాలనీ తెలంగాణ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న నూతన కార్యాలయము వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రామగుండం–3 & ఏ.పీ.ఏ ఏరియా కేంద్ర కమిటీ సభ్యులు, ఏరియా ఉపాధ్యక్షులు, బ్రాంచ్ కార్యదర్శులు, పిట్ కమిటీలు, పీట్ కార్యదర్శులు, కార్మిక బంధువులకు, కాంట్రాక్ట్ కార్మికులు అందరూ హాజరు కావాలని వారు కోరారు.

### శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణానికి

# ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విరాళం

**సూర్య కరీంనగర్**




గంగాధర మండలం వెంకంపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణం కోసం ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి రూ. 1,16,000/– (ఒక లక్ష పదహారు వేల రూపాయలు) విరాళంగా అందించారు. ఆయన దాతృత్వాన్ని గ్రామస్థులు అభినందించారు. ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన నరేందర్ రెడ్డికి వెంకంపల్లి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆమనిని ఘనంగా సన్మానించిన తోట కిరణ్ కుమార్

**- ఉన్నత శిఖరాలకు అధిరోహించాలి**

**- బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం కొరుటపల్లి గ్రామంలోని బంధారపు తిరుపతి భాగ్య దంపతుల కుమార్తె బంధారపు ఆమని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినగ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో 765 ర్యాంకుతో ఎంపీ ఓ ఉద్యోగం సాధించింది. ఆమనినీ బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ తోట కిరణ్ కుమార్ శాలువా కప్పిఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తోట కిరణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులోమరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనిఆకాంక్షించారు.

# ఆర్మీ జవాన్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ పెరుమాళ్ళ రాజ్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడంతో గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దేశానికి ఒక గొప్ప జవాన్ కోల్పోయిందని అన్నారు.

# పాఠశాలకు వెళ్లాలంటే నీటిలో ప్రయాణించాలి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు వెళ్లాలంటే నీటిలో ప్రయాణించవలసి వస్తుంది. విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు వెళ్లే దారిలో తూకముర్రి అనే ప్రాంతంలో సరైన రోడ్డు వసతి లేక రహదారిపై నుండి నీరు ప్రవహించడంతో.. ఇబ్బందులు పడుతున్నారు. వీర్నపల్లి మండలం గా ఏర్పాటైన కూడా అభివృద్ధికి నోచుకోవడం లేదని పలువురు అభిప్రాయపడ్డారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక స్వచ్ఛంద సేవా సభ్యులు పొన్నం రాజలింగం గౌడ్ సంయుక్తంగా గొల్లపెల్లి మండలం శ్రీరాముల పల్లెలో గురువారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంకు ముఖ్య అతిథులుగా లయన్ తాటిపాముల వినోద్ కుమార్, లయన్ శ్రీరాముల సుదర్శన్ చార్టర్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు. ఈ నేత్ర వైద్య శిబిరంకు పరిసర గ్రామాల ప్రజలు105 మంది హాజరు కాగా రేకుర్తి హాస్పిటల్ టెక్నీషియన్ చింతల ప్రభాకర్ వ్యాధిగ్రస్తులను పరీక్షించగా 65 మంది ఉచిత ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించి ఈరోజు ఉచిత రవాణా ద్వారా ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి హాస్పిటల్ కు వారిని తరలించడం జరిగింది. రేపు మోతే బిందు ఆపరేషన్ నిర్వహించి ఎల్లుండి శ్రీరాముల పల్లె గ్రామంకు చేర్చడం జరుగుతుంది.



అధ్యక్షులు లయన్ వడ్లగట్ట శంకర్, ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల శ్రీహరి, లయన్ సభ్యులు దోపటి దేవదాస్, మానపురి శ్రీనివాస్, స్థానిక ఆర్ఎంపీ డాక్టర్లు ఇతర స్వచ్ఛందంగా సేవ చేసే సభ్యులు పాల్గొన్నారు.

# బి ఏ ఎస్ పెండింగ్ నిధులు చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రుల రాస్తారోకో

**సూర్య ఎండపల్లి**



మండలంలోని రాజారాం పల్లి కి చెందిన అక్షర పాఠశాలకు చెందిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థులు రాజారం పల్లి కరీంనగర్ రహదారైపై బైఠాయించారు గురువారం రోజున ప్రభుత్వం తమ పెండింగ్ ఫీజులు చెల్లించాలని రోడ్డెక్కారు. తల్లిదండ్రులతో కలిసి అక్కడే రోడ్డుపై బైఠాయించారు. కలెక్టర్ రావాలని, పెండింగ్ ఫీజులు చెల్లించి పాఠశాలలకు పంపించాలని డిమాండ్ చేశారు. బీఏఎస్ ద్వారా ఉచితంగా మంచి చదువు అందిస్తారనే సంతోషం ఎన్నో రోజులు లేదని విద్యార్థులు వాపోయారు. రాస్తారోకోతో విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. చివరికి ఎస్సై ఉమా సాగర్ ఘటన స్థలానికి చేరుకొని అక్కడి నుండి విద్యార్థులు తల్లిదండ్రులని పంపించడం జరిగింది.

# బీ.ఆర్.ఎస్ యువజన నాయకుని తండ్రీ మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ రాంనగర్ గ్రామానికి చెందిన అల్లి.మల్లయ్య చికిత్స పొందుతూ హైదరాబాదులో గురువారం మృతి చెందాడు. బీ.ఆర్.ఎస్ యువజన విభాగం నాయకుడు అల్లి రమేష్, సింగరేణి ఉద్యోగి అల్లి తిరుపతి తండ్రి మల్లయ్య సింగరేణి ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యారు. ఈయన మృతి పట్ల రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ,పీవీ రావు, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజా సంపత్, బీఆర్ ఎస్ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్,భాద్రపు ప్రశాంత్, సందేవేన కుమార్ తదితరులు సంతాపం వెలిబుచ్చారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్, రామగిరి మండలాలలోని పన్నూరు,కమాన్ పూర్,జూలపల్లి గ్రామాలలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య పర్యటించారు.నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈయన వెంట రామగిరి కమాన్ పూర్ రిటర్నింగ్ అధికారులు శ్రీనాథ్, ప్రవీణ్ కుమార్, ఎంపీడీఓలు బద్రి శైలజ, గంగాల లలిత, తహసీల్దార్ లు పర్న%శీ%ది సుమన్, ముత్యాల వాసంతి, ఎస్.ఐ కొట్టే ప్రసాద్, టి.శ్రీనివాస్, ఎంపీఓలు దేవరకొండ ఉమేష్, అల్వాల మారుతి, ఎస్.బి హెడ్ కానిస్టేబుల్ కంపల్లి.మల్లేశం పాల్గొన్నారు.

# జిపిఎఫ్ పెండింగ్ బిల్లులను మంజూరు చేయండి

**సూర్య, హుజురాబాద్**



చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల జిపిఎఫ్ డబ్బులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటి రాష్ట్ర కార్యదర్శి ఎండి. ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు కు గురువారం విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ... తమ అవసరాలకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉద్యోగులంతా నెల నెల తమ జీతంలో జిపిఎఫ్ లో దాచుకుంటారని, కానీ దాచుకున్న డబ్బులు ఉద్యోగులకు అవసరమైన సందర్భంలో ప్రభుత్వం మంజూరు చేయకపోవడం పట్ల ఉద్యోగుల ఆవేదన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని జిపిఎఫ్ డబ్బులను వారికి వెంటనే మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ఫోటోలు ,వీడియోలు పోస్ట్ చేస్తే కఠిన చర్యలు

**- గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ**

**సూర్య గంగాధర**



సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ల విద్వేషపూరితమైన , రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ఫోటోలు ,వీడియోలు పోస్ట్ చేయడం, ఇరు వర్గాల మధ్య గొడవలు సృష్టించడం లాంటివి చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గంగాధర ఎస్సై వంశీకృష్ణ అన్నారు. పాత నేరస్తులను రౌడీ షీటర్లను, నేర చరిత్ర గల వారిని, ట్రబుల్ మంగర్స్ పైన ఎల్లప్పుడూ నిగా ఉంచబడుతుందని తెలిపారు.

# ఉపాధిలో రైతులకు వివిధ పథకాలు... సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్న అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్) లో రైతులకు వివిధ పథకాలు అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పలు పథకాలు ఈ విధంగా ఉన్నాయి.

గోట్ షెడ్:
5.25 మీటర్లు ఐ 4.25 మీటర్ల తో షెడ్డు నిర్మించాలి. రైతు వద్ద 20 గొర్రెలు ఉంటే రూ. 1.40 లక్షలు, 10 గొర్రెలు ఉంటే రూ.90 వేలు చెల్లిస్తారు.

బర్రెలు/ ఆవుల షెడ్డు:
15 ఫీట్లఐ 12 ఫీట్లతో షెడ్డు నిర్మించాలి. రెండు పాలిచ్చే గేదెలు, ఒక దూడ ఉండాలి. రూ. 92 వేలు చెల్లిస్తారు.

ఫౌల్ట్రీ షెడ్:
ఒక వెయ్యి కోళ్లు ఉండాలి. 49 ఫీట్లఐ14 ఫీట్లతో షెడ్డు నిర్మించాలి. రూ. 3 లక్షలు చెల్లిస్తారు.

ఓజోలు ఫిట్స్:
ఈ ఫిట్స్ ను సేంద్రియ ఎరువుల తయారీకి నిర్మించుకోవాలి రైతులకు రూ. 17,500 లు




చెల్లిస్తారు. 3మీటర్లు%శ%2మీటర్లు%శ%1 1/2 ఫీట్లతో మూడు ఫీట్స్ నిర్మించాలి.

నాడెం కంపోస్ట్ ఫీట్లు :
రైతులు నాడెం కంపోస్ట్ ఫీట్లు నిర్మించుకోవాలి. దీనికి రూ. 16వేలు చెల్లిస్తారు. 3 మీటర్ల పొడవుగాఐ 2 మీటర్లు అడ్డంగా ఐ 1 మీటర్లు లోతులో నిర్మించుకోవాలి. చెత్తాచెదారం పేడతో ఎరువుల తాయారుకి పనిచేస్తుంది.

చెక్ డ్యామ్ లు:
అటవీ ప్రాంతంలో, గుట్టల వర్షపు నీరు వృధా పోకుండా ఉండేందుకు చెక్ డ్యాములు మంజూరు చేశారు. ఎస్టిమేషన్ ప్రకారం నిధులు మంజూరు చేస్తారు.

ఇంకుడు గుంతలు:
ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి. 1 1/2 ఐ1 1/2 మీటర్లు ఐ 2 మీటర్లతో నిర్మించి, గోలెం, కంకర, ఇసుకతో నింపాలి. దీనికి రూ. 6వేలు చెల్లిస్తారు.

వ్యక్తిగత చెక్ డ్యాములు:
రైతులు తాము పొలాల వద్ద వరద నీరులో గండ్లు పడ్డ, వరద నీరు వృధాగా పోతున్న ప్రాంతంలో చెక్ డ్యాములు నిర్మించుకోవచ్చు. ఎస్టిమేషన్ ప్రకారం నిధులు చెల్లిస్తారు. 15 మీటర్ల నుండి 20 మీటర్ల వెడల్పుతో నిర్మించుకోవచ్చు.

మార్చి 31 లోగా పూర్తి చెయ్యాలి
పై ఉపాధి హామీ పథకాలన్నిటిని వచ్చే సంవత్సరం మార్చి 31 లోగా పూర్తి చేయాలి. అప్లికేషన్ ఫామ్ తో పాటు 5 ఎకరాల లోపు బీసీలు, 7.5 ఎకరాల లోపు ఎస్సీ, ఎస్టీలు తమ ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు, వెటర్నరీ డాక్టర్ సర్టిఫికేషన్, భూ భారతి ఫామ్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, గేదెలతో దిగిన ఫోటోలు, విఓ సర్టిఫికేషన్ ఉండాలి. దరఖాస్తులను ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీడీవోలకు అందించాలి.

# చేనేత జౌళి శాఖ కార్యాలయాన్ని కార్మికులకు అందుబాటులోకి తేవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

చేనేత జౌళి శాఖ కార్యాలయాన్ని కార్మికులకు అందుబాటులో ఉండే విధంగా కలెక్టరేట్ నుండి సిరిసిల్లకి మార్చాలని సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, చేనేత జౌళి శాఖ ఏడి లకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో వివిధ రంగాలపై ఆధారపడి పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు చాలా సంవత్సరాలుగా సిరిసిల్ల బి.వై.నగర్లో అందుబాటులో ఉండి సేవలందించిన జిల్లా చేనేత జౌళి శాఖ కార్యాలయాన్ని కలెక్టరేట్ సముదాయంలోకి మార్చడం వలన కార్మికులు వివిధ సంక్షేమ



పథకాలు,సమాచారం కోసం,పని నిమిత్తం కలెక్టరేట్ లోని చేనేత జౌళి శాఖ కారాలయానికి వెళ్లాలంటే కార్మికులకు దూర భారం తో పాటు ఆర్థిక భారం, సమయానికి పనులకు వెళ్లడం ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సిరిసిల్ల పట్టణం బి.వై.నగర్ లో చేనేత జౌళి శాఖ కార్యాలయానికి సొంత భవనం ఉన్నప్పటికీ అప్పటి కలెక్టర్ ఏకపక్ష నిర్ణయంతో ఆఫీసును కలెక్టరేట్ సముదాయంలోకి మార్చడం జరిగిందని ఆఫీసును మార్చడం ద్వారా కార్మికుల ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృశ్య యధావిధిగా సిరిసిల్లలోకి ఆఫీసును మార్చాలని పలు దాఫాలుగా కలెక్టర్ కు విన్నవించినప్పటికీ పట్టించుకోలేదని జిల్లా కలెక్టర్ వేలాదిమంది కార్మికులకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి ఆఫీసును యధావిధిగా సిరిసిల్లలోకి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యం,ఉడుత రవి,గుండు రమేష్,ఎక్కల్ దేవి జగదీష్,బాస శ్రీధర్,స్వర్గం శేఖర్,పత్తిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన మనస్సే నిజమైన ఆనందాన్ని ఇస్తుంది

### - సైకాలజిస్ట్ కె.పున్నంచందర్

**సూర్య సిరిసిల్ల టౌన్**

మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రభుత్వ సాధారణ వైద్యశాల ఆధ్వర్యంలో సుందరయ్య నగర్లోని మహిళ లకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ పున్నంచందర్ మాట్లాడుతూ మహిళలు మానసిక ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఇటీవలి కాలంలో మహిళలు కుటుంబం,ఉద్యోగం,సామాజిక బాధ్యతలు,వ్యక్తిగత జీవితాల మధ్య సమతౌల్యం సాధించడంలో అత్యధిక ఒత్తిడిని ఎదుర్కొం టున్నారని,ఈ ఒత్తిడి ఫలితంగా ఆందోళన ,నిరాశ, నిద్రలేమి, కోపం, శారీరక అనారోగ్యాలు ఏర్పడుతున్నాయని అన్నారు. మహిళలు తమ కుటుంబ అవసరాలనే కాకుండా, తమ వ్యక్తిగత మానసిక ఆరోగ్యాన్ని సమానంగా సంరక్షించు కోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సరైన నిద్ర,ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం,యోగా స్నేహితులతో సంభాషణ, అవసరమైతే సైకాలజిస్టు సహాయం పొందడం లాంటివి చేయాలని అన్నారు. ఆరోగ్యకరమైన మనస్సే నిజమైన ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ సిబ్బంది రాపెల్లి లత,బూర శ్రీమతి,కొండ ఉమ,మహిళలు పాల్గొన్నారు.

## జెడ్పిటిసి సిపిఎం పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గురిజాల శ్రీధర్

**సూర్య బోయినపల్లి..**

మండల సిపిఐ ఎం పార్టీ అభ్యర్థిగా గురి జాల శ్రీధర్ గురువారం జెడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కార్మిక వర్గం, ప్రజానీకం, శ్రామిక మహిళలు, బీడీ కార్మిక మహిళలు, అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మిక వర్గాలకు, సామాన్య ప్రజానీకం, పేద ప్రజలు, యువతకు విజ్ఞప్తి చేశారు.

## హెల్త్ కార్డు అందించిన మెట్ పల్లి ప్రెస్ క్లబ్( ఐజేయు) సభ్యులు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్లలోని 6 వార్డు ఎకిన్ పూర్ చెందిన సీనియర్ జర్నలిస్టు గోరుమంతుల నారా యణకు మెట్ పల్లి లోని కార్పొరేటర్ స్థాయి ఆసుపత్రిలో బిల్లులో రాయితీ కలిగిన కలిగిన హెల్త్ కార్డును గురువారం టీయూడబ్ల్యూజే( ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ ల ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణకు గత నెలలో ఆర్థిక సాయం అందించినట్లు ఇప్పుడు ఆయనకు పట్టణంలోని ఓ కార్పొరేట్ స్థాయి ఆసుపత్రికి చెందిన బిల్లులో రాయితీగల హెల్త్ కార్డును అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహమ్మద్ అఫ్రోజ్, సహాయ కార్యదర్శి పింజారి శివ, ఈసీ మెంబర్ కుర్ర రాజేందర్ లు తదితరులున్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో మొక్క నాటిన నూతన వధూవరులు శ్రీకాంత్ - శిరీష ..

**సూర్య బోయినపల్లి ..**

మండలంలోని మండలం తడగొండ గ్రామంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొన నూతన వధూవరులు శ్రీకాంత్ శిరీష . మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని వారి ఇంటి ఆవరణలో కుటుంబ సభ్యులతో కలిసి మొక్క నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు ఇలానే ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటి భావితరాలకు భవిష్యత్తును అందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు , హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలి

### - సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల అర్బన్**

వృద్ధుల సంరక్షణ, సంక్షేమము, హక్కుల పరిరక్షణ కోసం వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. గురువారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో విలేఖరు లతో ఆయన మాట్లాడారు. నిరా ధరణ కు గురవుతున్న వృద్ధుల హక్కుల పరిరక్షణ, పునరావసం, భద్రతకు, సమాజ హితానికి వారి నైపుణ్యాలను ఉపయోగించుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధుల కమిషన్ ఏర్పాటు చేస్తేనే వృద్ధులకు న్యాయం జరుగుతుందన్నారు. కేరళ రాష్టం లో అక్కడి ముఖ్యమంత్రి పినరయి విజయన్ వృద్ధుల కమిషన్ ఏర్పాటు కు నిర్ణయం తీసుకోవడం పట్ల తమ అసోసియేషన్ తరపున హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాతం, కోశాధికారి వెల్మ ల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, మానాల కిషన్, దిండిగాల విఠల్, కే. గంగాధర్, దుబ్బేశం, చంద్రమౌళి,కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జాతీయ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందనను కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను గురువారం అందజేశారు. ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ అధికారులు జగిత్యాల పట్టణంలో సర్వే ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలు గ్రామాలలో ప్రజల ఉపాధి స్థితిగతులపై నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా జగిత్యాల పట్టణంలో సర్వే ప్రారంభించామని గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ మా ట్లాడుతూ తొలుత సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ప్రత్యేక ట్యాబ్ ద్వారా 12 కుటుంబాలను ఎంపిక చేస్తామన్నారు. ఇందులో కుటుంబ యజమాని పేరు, సభ్యుల వివరాలు, విద్యార్హతలు, వృత్తివిద్య కోర్సులు, స్వయం ఉపాధి తదితర అంశాలు నమోదు చేస్తామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కనకయ్య, జగిత్యాల ఎంపీఎస్ఓ కవిత, మున్సిపల్ వార్డు ఆఫీసర్ మోహన్, మున్సిపల్ వార్డు ఆర్పి లావణ్య, సుమలత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## పిల్లలు యుక్త వయసులో చెడు వ్యసనాలకు లోను కావద్దు

**సూర్య జగిత్యాల టౌన్**

టొబాకో ఫ్రీ యూత్ క్యాంపె యిన్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల బాలుర కళాశాల (గొల్లపల్లి రోడ్) లో గురువారం అవగాహన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అర్చన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు మంచి అలవాట్లతో జీవితం సాగేలా చూసుకోవాలని తెలిపారు. సిగరెట్ గుట్కా పాన్ మసాలా లు వాడితే నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని అందుకే ఆ అలవాట్లకు ప్రభావితం కావద్దని సూచించారు. ఈ నెల రోజుల కార్యక్రమంలో వీలైనంత ఎక్కువగా ప్రజల్లో, యుక్త వయసు వారిలో విస్తృతమైన అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాగభూషణ్, శ్రీనివాస్, డాక్టర్ అర్చన,మురళి, శ్యామ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ మోస పూరిత వాగ్దానాలపై నిలదీయాలి

## - జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

**సూర్య,ఇల్లంతకుంట**



ఇల్లంతకుంటలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల. రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మోస పూరిత వాగ్దానాలపై నిలదీయాలని రాజన్న సిరిసిల్ల జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ప్రజలకు ఇవ్వాల్సిన ఆరు గ్యారెంటీల బాకీ కార్డును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి తో కలిసి విడుదల చేశారు.అనంతరం ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని దురుద్దేశ్యంతో 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక 22 నెలల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కింద న్నారు. రైతులకు రైతుబంధు ఎగ్గొట్టిందని,రైతు భరోసా ద్వారా 4ఎకరాలు ఉన్న ఒక్కో రైతుకు 76వేలు ప్రభుత్వం బాకీ ఉందని వివరించారు. ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ చేస్తామని,రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం శఠగోపం పెట్టిందని తెలిపారు.గతంలో కేసీఆర్ ఉన్నప్పుడు నిర్వహిం చిన ఉద్యోగాలకే నియామక పత్రాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందని, నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వకుండా ఆగం చేస్తోందన్నారు.విద్యార్థినులకు స్కూటీ, విద్యాభరోసా ద్వారా 5లక్షలు ఇస్తామని ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు.మహాలక్ష్మీ ద్వారా ప్రతి మహిళకు 2500 ఇస్తామని,రాష్ట్రంలోని ఒక్కో మహిళకు ప్రభుత్వం 55000 బాకీ ఉందని చెప్పారు.గతంలో కేసీఆర్ ఉన్నన్ని రోజులు పదేళ్ల పాటు యూరియా కొరత లేకుండేనని,ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో యూరియా కొరత ఏర్పడిందని ప్రశ్నించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ కు ఓటు వేయొద్దని,కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటిం టికి అందజేస్తామని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు నిలదీయా లన్నారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి రాజిరెడ్డి, నాయకులు కేతిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి,ఒగ్గు నర్సయ్య యాదవ్,కట్ట వెంకట్ రెడ్డి, ఉడుతల వెంకన్న,కముటము రాములు,బిల్లవేని పర్శరాం, సత్యనారాయణరెడ్డి, తడ్కపెల్లి భూమయ్య,సాదుల్, ర్యాగటి రమేష్,తిరుపతి రెడ్డి,ముత్తారెడ్డి,ఆరే కొమురయ్య, తుటి పరశురాం,పొన్నం పర్శరాం,సావనపెల్లి అనీల్,కేషవేని శ్రీనివాస్, పాశం రాజు,కళావతి, కొమ్ము కనకయ్య,ఏనుగుల బుచ్చిరెడ్డి, పట్నం శ్రీనివాస్, ఐలయ్యయాదవ్,ప్రశాంత్, మహంకాళి బాబు, దొమ్మాటి సునీల్, రాజేశం ,బాలరాజు, భాస్కర్, శ్రీనివాస్,రాజారామ్, దొమ్మాటి శ్రీనివాస్, మొండయ్య,పోచమల్లు,సత్యం, గొడుగు హరి తదితరులు పాల్గొన్నారు.

## సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

### - దాతల కుటుంబసభ్యులకు ధన్యవాదములు

### - క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం సందర్భంగా, గోదావరిఖనిలోని సింగ రేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ తరుపున క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. సదాశయ ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో 2023 నుండి 2025 మధ్యకాలంలో నేత్ర, అవయవ, శరీర దానం చేసిన దాతల కుటుంబాలను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ అవయవ దానం ఒక మహత్తర మైన సేవ. ఈ ప్రపంచంలో ఎవరికీ శాశ్వతం లేదు. కానీ మన శరీర భాగాలను ఇతరులకు అందించడం ద్వారా మరొకరి జీవితాన్ని రక్షించ గలగడం నిజంగా దైవసమానం. దాతల కుటుంబాల త్యాగం ప్రశంస నీయం అని కొనియాడారు. లయన్స్ క్లబ్ సెంటర్ కాలనీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు పదిమంది నుండి నేత్రాలు సేకరించి 20 మంది అంధులకు చూపునివ్వడానికి పనిచేయడం జరిగిందని గర్వంగా తెలిపారు.అవయవ దానంపై అవగాహన పెంచే విధంగా పలు ప్రదర్శనలు, వీడియోల ప్రదర్శనలు చేసి అవగాహన కల్పించడం అభినందనీయమని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి తదితరులు పాల్గొనగా వీరితో పాటు పలువురు వైద్యులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్రియాల గనిలో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న జాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గనిలో గురువారం కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాదావత్ వెంకన్న జాదవ్ పర్యటించారు. గని లోపలికి వెళ్లి అక్కడ స్థితిగతులను పరిశీలించారు.1 సిమ్ లోని ప్యానల్ 3,4 పనులను పరిశీలించారు. గని ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఎస్.ఓ.టు.జీ. ఎం బండి సత్యనారాయణ ప్రాజెక్ట్ ఆఫీసర్ కోడెం జనార్ధన్, సేఫ్టీ ఆఫీసర్ కట్కం కమలాకర్, వెల్ఫేర్ ఆఫీసర్ అదే.మధు, ఐటీయూసీ పిట్ సెక్రటరీ ఇప్ప.గంగాధర్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ నేతల అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్

**సూర్య, తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ధోక కార్డును విడుదల చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత మీ పాలనలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి అసత్య ఆరోపణలు చేస్తున్నారని, రానున్న స్థానిక ఎన్నికలకు ప్రజల్లోకి వెళ్లే ప్రజల ఛీత్కారం తప్పదని తప్పుడు ప్రచారానికి తెరలేపారని,పది సంవత్సరాల మీ పాలనలో అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది మీరు, ప్రజలను అరిగోస పెట్టి ఇబ్బందులకు గురిచేసింది మీరు కాదా, 3000 కోట్ల విలువైన ఇసుకను సిరిసిల్ల నుండి తరలించి కోట్లు సంపాదించిన మీరు ధోక కార్డును రిలీజ్‌చేయడం సిగ్గుచేటు. గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకుల అవినీతి తాడూరులో రిలీజ్ చేసి ఎన్నికలకు పోతాం, సిరిసిల్ల, వేములవాడ గులాబీ నాయకుల దోపిడీ అందరికీ తెలుసు అని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల భూపతి, సత్తు శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, మిరాల శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు చేసిన ఇద్దరు నిందితులు అరెస్ట్

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వరుస దొంగతనాల కేసులను ఎస్ఐ శేఖర్ రెడ్డి నేతృత్వంలో గురువారం పోలీసులు ఛేదించారు. నిందితులైన మహమ్మద్ బాబా అలియాస్ సోనూ (22) ఆటో డ్రైవర్, షేక్ అజీమ్ (ఇందుర్తి, చిగురుమామిడి)లను అరెస్టు చేశారు. వీరు ముత్తారం, కరీంపేట, రేగొండ, మొగిలిపాలెం, బొమ్మనపల్లి గ్రామాల్లో కరెంటు మోటర్లు, దేవాలయాలు, ఇళ్లలో తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నారు. పోలీసులు నిందితుల నుండి రూ. 80,000 నగదు, బంగారు కమ్మలు, ముక్కుపుల్ల, వెండి బ్రాస్లెట్, దొంగతనాలకు ఉపయోగించిన బజాజ్ ఆటో (టిజి 22 టి 2012)ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. సిసి కెమెరా ఫుటేజ్, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కేసును చాకచక్యంగా ఛేదించిన ఎస్ఐ శేఖర్ రెడ్డి, కానిస్టేబుల్ సల్మాన్ లను ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి మాధవి ప్రశంసించారు.

## ఆరోగ్యకరమైన మనస్సే నిజమైన ఆనందాన్ని ఇస్తుంది

### - సైకాలజిస్ట్ కె.పున్నంచందర్

**సూర్య, సిరిసిల్ల టౌన్**



మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రభుత్వ సాధారణ వైద్యశాల ఆధ్వర్యంలో సుందరయ్య నగర్‌లోని మహిళ లకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సైకాలజిస్ట్ పున్నంచందర్ మాట్లాడుతూ మహిళలు మానసిక ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఇటీవలి కాలంలో మహిళలు కుటుంబం,ఉద్యోగం,సామాజిక బాధ్యతలు,వ్యక్తిగత జీవితాల మధ్య సమతౌల్యం సాధించడంలో అత్యధిక ఒత్తిడిని ఎదుర్కొం టున్నారని,ఈ ఒత్తిడి ఫలితంగా ఆందోళన ,నిరాశ, నిద్రలేమి, కోపం, శారీరక అనారోగ్యాలు ఏర్పడుతున్నాయని అన్నారు.మహిళలు తమ కుటుంబ అవసరాలనే కాకుండా, తమ వ్యక్తిగత మానసిక ఆరోగ్యాన్ని సమానంగా సంరక్షించు కోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.సరైన నిద్ర,ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం,యోగా స్నేహితులతో సంభా షణ, అవసరమైతే సైకాలజిస్టు సహాయం పొందడం లాంటివి చేయాలని అన్నారు.ఆరోగ్యకరమైన మనస్సే నిజమైన ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ సిబ్బంది రాపెల్లి లత,బూర శ్రీమతి,కొండ ఉమ,మహిళలు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డు అందించిన మెట్ పల్లి ప్రెస్ క్లబ్( ఐజేయు) సభ్యులు

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్లలోని 6 వార్డు ఎకిన్ పూర్ చెందిన సీనియర్ జర్నలిస్టు గోరుమం తుల నారా యణకు మెట్ పల్లి లోని కార్పొరేటర్ స్థాయి ఆసుపత్రిలో బిల్లులో రాయితీ కలిగిన కలిగిన హెల్త్ కార్డును గురువారం టీయూడబ్ల్యూజే( ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ ల ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణకు గత నెలలో ఆర్థిక సాయం అందించినట్లు ఇప్పుడు ఆయనకు పట్టణంలోని ఓ కార్పొరేట్ స్థాయి ఆసుపత్రికి చెందిన బిల్లులో రాయితీగల హెల్త్ కార్డును అందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహమ్మద్ అఫ్రోజ్, సహాయ కార్యదర్శి పింజారి శివ, ఈసీ మెంబర్ కుర్ర రాజేందర్ లు తదితరులున్నారు.

## జెడ్పిటిసి సిపిఎం పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గురిజాల శ్రీధర్

**సూర్య, బోయినపల్లి.**



మండల సిపిఐ ఎం పార్టీ అభ్యర్థిగా గురి జాల శ్రీధర్ గురువారం జెడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కార్మిక వర్గం, ప్రజానీకం, శ్రామిక మహిళలు, బీడీ కార్మిక మహిళలు, అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మిక వర్గాలకు, సామాన్య ప్రజానీకం, పేద ప్రజలు, యువతకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అభ్యర్థి గురిజాల శ్రీధర్, పార్టీ నాయకులు, రామంచ అశోక్, సిఐటియు నాయకులు ఆకుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో మొక్క నాటిన నూతన వధూవరులు శ్రీకాంత్ - శిరీష ..

**సూర్య, బోయినపల్లి ..**



మండలంలోని మండలం తడగొండ గ్రామంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొన నూతన వధూవరులు శ్రీకాంత్ శిరీష . మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని వారి ఇంటి ఆవరణలో కుటుంబ సభ్యులతో కలిసి మొక్క నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు ఇలానే ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటి భావితరాలకు భవిష్యత్తును అందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు , హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### చల్మెడ ఆనందరావు హాస్పిటల్‌లో

# చల్మెడ బేబీ కిట్ ప్రారంభం

### - చల్మెడ బేబీ కిట్లు అందించిన చైర్మన్ లక్ష్మినరసింహారావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్‌లోని బొమ్మకల్‌లో గల చల్మెడ ఆనందరావు హాస్పిటల్‌లో గురువారం ఉదయం చైర్మన్ లక్ష్మినరసింహారావు చేతుల మీదుగా చల్మెడ బేబీ కిట్ ప్రారంభించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ లక్ష్మినరసింహారావు మాట్లాడుతూ గర్భం దాల్చిన మొదటి నెల నుంచి సాధరణ కాన్పుగాని, సిజేరియన్ గాని, బిడ్డ పుట్టిన రోజు నుండి ప్రతి నెల అవసరమైన పరీక్షలు, నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే సాధారణ కానుకలు గాని, సిజేరియన్ ద్వారా అవసరమైన వారికి గాని, పూర్తిగా మందులు సిద్ధంగా అందిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ డైరెక్టర్ వి. సూర్యనారాయణ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ అసిన్ అలీ, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ డి.వి. రామకృష్ణ ప్రసాద్, గర్భకోష వ్యాధుల విభాగం హెచ్ఓడి డాక్టర్ వి. రమాదేవి, డాక్టర్ జి.బి మాధవి, డాక్టర్ కవిత, డాక్టర్ అర్జుమంద్ భాను, సర్జరీ విభాగం హెచ్ఓడి డాక్టర్ ప్రశాంత్, ఏ.వో డాక్టర్ శ్రావణ్, పీజీ విద్యార్థులు, డెలివరీ అయిన మహిళలు వారు పాపలతో ఇట్టి కార్యాక్రమంలో పాల్గొన్నారు.






## కంటి సంరక్షణపై అవగాహన శిబిరం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో కంటి సంరక్షణపై అవగాహన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం దృష్టి దినోత్సవం ముఖ్య ఉద్దేశం “మీ కనులను ప్రేమించండి” అనే నినాదంతో ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు కంప్యూటర్ సెల్ఫోన్ చూసే సమయాలను తగ్గించుకోవాలని, విజన్ 20-20-20 అనే రూల్ పాటించాలని, ఆరు బయట గడిపే సమయంను పెంచుకోవాలని, రెగ్యులర్గా ఎక్సర్సైజులు, ఎక్కువగా పోషకాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంతేకాకుండా మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా క్రమం తప్పకుండా రెటీనా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫ్తాల్మాలజి హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ డాక్టర్ కృష్ణ, ఆర్ఎంఓ డాక్టర్ గీతిక, డిపిఓ రవీందర్ ఆఫ్తాల్మలజీ ఆఫీసర్లు తిరుపతి, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఎస్ జి ఎఫ్ అండర్ -14,17 కరాటే పోటీలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్ లో గురువారం 69వ ఎస్ జి ఎఫ్ కరాటే జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించడం జరిరిగిందని ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ చక్రదర్ రావు తెలిపారు. ఈ క్రీడా పోటీలను జగిత్యాల జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ప్రారంభించి మాట్లాడుతూ కరాటే తో ఆత్మవిశ్వాసం ఆత్మస్థైర్యం పెంపొందుతుందని తద్వారా కరాటే క్రీడా కారులు ఎన్నో ఉన్నత శిఖరాలను అవరోదించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ క్రీడా పోటీల్లో దాదాపుగా 150 మంది క్రీడాకారులు పోటీపడి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కి ఎంపికయ్యారని తెలిపారు. ఈ ఎంపిక పోటీలకు పెటా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విశ్వప్రసాద్, అశోక్, మాజీ ఎస్ జి ఎఫ్ సెక్రటరీ లు శ్రీనివాస్, రాంనాయక్ పీడీ లు రాజమల్లయ్య ,గంగాధర్, కరాటే కోచ్ లు మర్రిపెల్లి శ్రీనివాస్, లింగయ్య, కాంతారా వు,పవన్ , నరేష్ ,ఆకాష్, శివ, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన నాయకులు

**సూర్య,రాయికల్**




బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు జిల్లా మాజీ అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగా శ్రావణి ఆధ్వర్యంలో ధర్మాజిపేట్ గ్రామానికి చెందిన మ్యాకల ఉమా,మ్యాకల కిషన్,వాకిటి గంగారెడ్డి,బోర్నాపల్లికి చెందిన సిరిసిల్ల యాదగిరి,సిరిసిల్ల కరుణాకర్,దికొండ బాలరాజు,కుంటాల లక్ష్మణ్,భారతపు వెంకటరమణలను కండువా కప్పి బీజేపీలోకి సాధారంగా ఆహ్వానించారు.ఇట్టి కార్యక్రమం లో రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్,మండల ప్రధాన కార్యదర్శులు బండారి సాయిరాజ్ గౌడ్,ఏనుగు రవీందర్ రెడ్డి,పాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, సీనియర్ నాయకులు మంగళరాపు లక్ష్మి నారాయణ, బూత్ అధ్యక్షులు కోటిశ్వర్,భూమన్న,వెంకటేష్ గుగ్గిళ్ల రాజేందర్,ఆకుల శేఖర్,గంగారెడ్డి,నర్సయ్య,తిరుపతి ,సోమేశ్ ,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

**సూర్య బోయినపల్లి**

మండలంలో గురువారం ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో తడగొండ బోయినపల్లి గ్రామ శివారులలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు, వాహనాల పత్రాలు ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు ఆయనతోపాటు పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాత ప్లాన్ తోనే ఆర్ఓబి నిర్మించాలి

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మండలం మడిపల్లి హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామాల నడుమ ఉన్న రైల్వే లైన్ పై నిర్మించ తలపెట్టిన ఫ్లైఓవర్ బ్రిడ్జిని పాత ప్లాన్ ప్రకారమే పూర్తి చేయాలని రెండు గ్రామాలకు చెందిన రైతులు జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు గత ప్రభుత్వం హయాంలో అప్పటి మంత్రి ఈటల రాజేందర్ రెండు గ్రామాల నడుమ రోడ్డు నిర్మించి రైల్వే లైన్ పై ఆర్ఓబి నిర్మాణానికి రైతులకు ఇబ్బంది కలగకుండా సర్వే నిర్వహించి ప్లాన్ తయారు చేయించాడని తెలిపారు కానీ ఇద్దరు వ్యక్తులు తమ స్వార్థం కోసం పాత ప్లాన్ పక్కకు పెట్టి కొత్త ప్లాన్ ప్రకారం ఆర్ఓబి నిర్మించాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు కొత్త ప్లాన్ వల్ల రెండు గ్రామాల రైతులకు ఇబ్బందులు కలగడమే కాకుండా ఐదు కిలోమీటర్ల అదనపు దూరం పెరుగుతుందని రైతులు తెలిపారు అధికారులు స్పందించి రెండు గ్రామాల రైతులకు ఇబ్బందులు కలగకుండా పాత ప్రణాళిక ప్రకారమే ఆర్ఓబి నిర్మించాలని తాసిల్దార్ వెంకటరెడ్డికి వినతి పత్రం అందించారు

## బిఆర్ఎస్ నాయకుల అరెస్టును ఖండిస్తూ నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావుని హౌస్ అరెస్టు చేయడంను ఖండిస్తూ కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ,ప్రజల పక్షాన నిలిచే నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్టీసీ బస్సు చార్జీలను 50 శాతం పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ నాయకత్వంలో ఆర్టీసీ భవన్ వద్ద వినతిపత్రం ఇవ్వడానికి ముందే నాయకులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ప్రజల పక్షాన నిలిచిన వారిని చూసి భయపడటం కాంగ్రెస్ ప్రభుత్వ బలహీనతకు నిదర్శనం అన్నారు.హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాకపోవడంపై కక్ష సాధింపులు మొదలుపెట్టిందని,ఆర్టీసీ కార్గోను ప్రైవేట్ పరం చేయడం,బస్సు చార్జీలు పెంచడం ప్రజలకు భారంగా మారిందని ఇదేనా ఇందిరమ్మ రాజ్యం-ఇదేనా ప్రజా పాలన అని ప్రశ్నించారు.ఎన్ని అరెస్టులు చేసినా బిఆర్ఎస్ వెనుకడదని కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మట్టి శ్రీనివాస్,శివరాం,అడిచర్ల సాయి,గాజుల మహేష్, సంపత్,వెలమల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- కలెక్టర్ ఎం. హరిత**

**- బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ**

**సూర్య బోయినపల్లి**

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. బోయిన పల్లిలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు, రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభు త్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలనీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ నాయకులు గుర్రం అశోక్ డిమాండ్ చేశారు.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. సిఐటియు ఆధ్వర్యంలో బి వై.నగర్ లోని కామ్రేడ్..అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్‌లో సిరిసిల్ల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అక్టోబర్ 14,15 తేదీల లో రంగారెడ్డి జిల్లాలో జరిగే తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు సూరం పద్మ, శ్రీరాముల రమేష్, చంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాసారపు శంకర్, సుల్తాన్ నర్సయ్య,రెడ్డిమల్ల రాజయ్య,ఏల్పుల బాలయ్య,బాబా కిషన్,శ్రీనివాస్,మల్లేశం మమత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం వితరణ చేసిన మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామానికి చెందిన మామిండ్ల శ్రీనివాస్ అనారోగ్యం తో మృతి చెందగా, బద్దనపల్లి గ్రామానికి చెందిన కంది గంగాధర్ అనారోగ్యంతో మృతిచెందగా మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య బాధిత రెండు కుటుంబాలను పరామర్శించి క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బాధిత పేద కుటుంబాల కు తన వంతు సాయం అందించి అండగా నిలిచిన కోడి అంతయ్యకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు, నాయకులు.అంతయ్య వెంట బిఆర్ఎస్ నాయకులు నవీన్ రావ్, సిలివేరి చిరంజీవి, కోలపురి నరేష్, శివరాత్రి ఐలయ్య, చెంచు బాబు తదితరులు ఉన్నారు.